RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

సంపుటి: 03 సంచిక : 50 శుక్రవారం, సెప్టెంబరు 20, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2



**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


## యూనివర్సిటీ కార్పస్‌కు సహకరించాలి



- భవన నిర్మాణాల్లో భాగస్వాములు కావాలి
- శిక్షణ పొందిన వాళ్లకు మీరే ఉద్యోగాలివ్వాలి
- స్పోర్ట్స్ వర్సిటీకి బడ్జెట్లో వెయ్యి కోట్లు!: సీఎం
- వచ్చే నెల నుంచే గచ్చిబౌలిలో స్కిల్ తరగతులు
- హెల్త్ కేర్, లాజిస్టిక్స్, ఈ-కామర్స్‌లో కోర్సులు
- 2 నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి: సీఎం


హైదరాబాద్, సెప్టెంబరు 19 : రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలు, అధికారులకు పిలుపునిచ్చారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డు ప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్ శ్రీనిరాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీషరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

(మిగతా 2వ పేజీలో)

## కౌలు రైతు, యజమాని మాట్లాడుకోవాలి..

**'రైతు భరోసా'పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

- కొత్తగూడెంలో విమానాశ్రయంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి వినతి
- ఢిల్లీలో ప్రపంచ ఆహార సదస్సుకు హాజరై.. వ్యాపారవేత్తలతో సమావేశమైన తుమ్మల
- రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆహ్వానించిన మంత్రి



న్యూఢిల్లీ/ఖమ్మం, సెప్టెంబరు 19 : రైతు భరోసాపై కౌలు రైతు, భూ యాజమాని మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో పంట పండించే రైతులకే రైతుభరోసా (రైతుబంధు) ఇవ్వాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట ఎవరైతే పండిస్తారో వారికే ఆర్థిక చేయూత ఇవ్వాలని అందరూ చెబుతున్నారన్నారు. ఏపీలో మాదిరిగా కౌలు రైతు ఒప్పందాలు

(మిగతా 2వ పేజీలో)

## ప్రజాభవన్ చుట్టూ కంచెలు ఎందుకు?

**రుణమాఫీ కోరితే రైతులను అరెస్టు చేస్తారా: కేటీఆర్**

**ప్రజాభవన్‌కు రైతులు వస్తుంటే భయమెందుకు?**




హైదరాబాద్: రుణమాఫీ కోరుతూ ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన రైతులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. 'రుణమాఫీ కోరుతూ చలో ప్రజాభవన్‌కు పిలుపునిచ్చిన రైతులను బుధవారం రాత్రి నుంచే అక్రమంగా అరెస్టు చేసి దొంగలు, ఉగ్రవాదుల్లా పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణం. పోలీసుల నిర్బంధకాండతో రైతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్రమంగా నిర్బంధించిన రైతులను పోలీసులు బేషరతుగా విడుదల చేయాలి. రుణమాఫీపై హామీ ఇచ్చి మోసం చేసినందునే రైతులు ఆందోళన చేస్తున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా రైతులు సంఘటితమై చేస్తున్న ఉద్యమం ఆగదు. దగా చేసిన

(మిగతా 2వ పేజీలో)

## వ్యక్తిగత అవసరాలకు ఇసుక పూర్తి ఉచితం

- వాగులు, వంకల నుంచి సమీప గ్రామాల ప్రజలు తీసుకెళ్లొచ్చు: ముఖ్యమంత్రి
- వారిని అధికారులు ఇబ్బందిపెట్టకూడదు.. ఇదే సమయంలో అక్రమ రవాణాకు చెక్
- విజిలెన్స్ వ్యవస్థను పటిష్టం చేయాలి.. ఇసుక పోర్టల్‌ను ఆవిష్కరించిన సీఎం



అమరావతి, సెప్టెంబరు 19 : ఉచిత ఇసుక హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యక్తిగత అవసరాల కోసం వాగులు, వంకల నుంచి ఇసుకను పూర్తిగా ఉచితంగా తీసుకెళ్లవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఉచిత ఇసుక నూతన పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు 24 గంటలూ ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా, ఎక్కడి నుంచైనా, ఏ సమయంలోనైనా ఇసుక బుకింగ్ చేసుకోగలిగే విధంగా పోర్టల్ విధానాన్ని నవీకరించాలన్నారు. అయితే తర్వాతి రోజుకు అందుబాటులో ఉన్న ఇసుక మాత్రమే బుక్ అవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం దానిని వారం రోజులకు పెంచాలని ఆయన ఆదేశించారు. దీనివల్ల 7 రోజుల్లో అందుబాటులో ఉండే ఇసుకను ఎవరైనా బుక్ చేసుకునే వెసులుబాటు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇసుకను పొందగలిగే విధంగా పారదర్శకతకు పెద్దపీట

(మిగతా 2వ పేజీలో)



## దేవుడి జోలికొస్తే సర్వనాశనమవుతారు

**::: మంత్రి లోకేశ్**



## గోవాలో జానీ మాస్టర్ అరెస్టు..

- నేడు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరచనున్న పోలీసులు
- నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన జానీమాస్టర్ భార్య ఆయేషా

## కశ్మీర్‌లో యువ వికాసం

**శ్రీనగర్, కాత్రాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**



శ్రీనగర్/కాత్రా: జమ్మూకశ్మీర్ యువత ఇక నిస్సహాయులు కాదని, వారితో సాధికారత మొదలైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రజాస్వామ్యంపై యువతలో విశ్వాసం పెరిగిందని, ఓటుతో మార్పు వస్తుందని వారంతా నమ్ముతున్నారని తెలిపారు. గురువారం జమ్మూకశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో, రియాసీ జిల్లా కాత్రాలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హెూదా పునరుద్ధరిస్తామని పునరుద్ఘాటించారు. తమ పరిపాలనలో ఇక్కడి యువతరం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బీజేపీ ఎన్నో హామీలు ఇచ్చిందని, అవన్నీ నెరవేరుస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలపై మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఈ మూడు కుటుంబ పార్టీలు సొంత లాభం కోసం ప్రజాస్వామ్యాన్ని, కాశ్మీరియత్‌ను అణచివేశాయని మండిపడ్డారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించకుండా దగా చేశాయని ఆరోపించారు. ఓటు వేసినా, వేయకున్నా ఆ మూడు కుటుంబాలే పెత్తనం చెలాయిస్తాయన్న ఆలోచన యువతలో ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే...

"జమ్మూకశ్మీర్‌లో గత ఐదేళ్లలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతంలో సాయంత్రం 6 గంటలకే ఎన్నికల ప్రచారం

(మిగతా 2వ పేజీలో)

# యూనివర్సిటీ కార్పస్‌కు సహకరించాలి



జయేష్ రంజన్‌తో పాటు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి, ఇతర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని చెప్పారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న మహీంద్రా ఆనంద్ స్కిల్స్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. తెలంగాణలోని పారిశ్రామికవేత్తలు స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరారు. దాతల పేర్లను లేదా వారి కంపెనీల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ లక్ష్యంగా.. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని చెప్పారు. 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి.. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని ప్రకటించారు. యూనివర్సిటీ అభివృద్ధిలోనూ పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదని, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించాలని.. తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. డిగ్రీలు, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షల మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించండని తన వద్దకువస్తున్నారని ముఖ్యమంత్రి తనకు ఎదురైన కొన్ని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏటా లక్షల మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని చెప్పారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల కొరత ఉందని ప్రస్తావించారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందరికీ సరిపడేన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు.

### పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని చెప్పారు. ఇప్పటికే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. సీఎం ఆలోచనల మేరకు త్వరలోనే స్కిల్ యూనివర్సిటీలో కొత్త కోర్సులు ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు.

### అందుకే ఒప్పుకున్నా: మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. విజన్ ఉన్న సమర్థ నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని సీఎం కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందన్నారు. యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉందని అభినందించారు. ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదన్నారు. సీఎం కల నిజం కావాలని, ఆయన ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు.

### వచ్చే నెల నుంచే కోర్సులు

స్కిల్స్ యూనివర్సిటీ దసరా తర్వాత కోర్సులు ఈ ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ(ఈఎససిఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. హెల్త్ కేర్, ఈ-కామర్స్, లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, ఆల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

### అర్హులకు డిజిటల్ రేషన్ కార్డులు: సీఎం

హైదరాబాద్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 2 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల జారీకి విధి విధానాలపై గురువారం సమీక్ష జరిగింది. అర్హులైన వారందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ సాధ్యాసాధ్యాలపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ అంశంపై పూర్తిస్థాయిలో చర్చించేందుకు రెండు రోజుల్లో మరోసారి సమావేశమవుదామని సీఎం చెప్పారు.

## కౌలు రైతు, యజమాని మాట్లాడుకోవాలి

తెలంగాణలో లేవని, ఇక్కడి భూ చట్టాలు వేరు, ఏపీలో ఉన్న చట్టాలు వేరని అన్నారు. ఇటీవల వరదలతో వ్యవసాయ భూముల్లో గండ్లు పడినా, ఇసుక మేటలు వేసినా నష్టపరిహారాన్ని భూ యాజమానులు తీసుకోవాలని, పంట నష్టం మాత్రమే జరిగితే కౌలు రైతుకు ఇవ్వాలని చెప్పామని తుమ్మల తెలిపారు. రైతుబంధుపై సీలింగ్ విధించడంపై ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదన్నారు. రెండు లక్షల రూపాయల్లోపు పంట రుణాలు ఉన్న 22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు రైతులకు రుణమాఫీ చేయకుండా ఎన్నికల కోడ్ వచ్చే ముందు ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టి.. 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో వచ్చే పంటకాలం నుంచి అన్ని పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందన్నారు. దీనికి దాదాపు రూ.3 వేల కోట్లు ఖర్చు కావచ్చని తుమ్మల తెలిపారు.

### కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల

రాష్ట్ర సమస్యలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యలపై మంత్రి తుమ్మల గురువారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. ఇటీవల ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన తుమ్మల.. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకాన్ని పెంచినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ టన్నుకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) రూ.20 వేలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంతో పాటు ఖమ్మం జిల్లాలో జరిగిన వరద నష్టాన్ని ప్రత్యక్షంగా చూసినందున కేంద్ర నుంచి ఇతోధికంగా సహాయం అందించాలని కోరారు. తెలంగాణకు కొబ్బరి పరిశోధన బోర్డు మంజూరు చేయాలని, అశ్వారావుపేటలో హార్టికల్చర్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. శివరాజ్ సింగ్ స్పందిస్తూ ఆయిల్‌పామ్ ఎంఎస్పీ నిర్ణయంపై సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వరద నష్టంపై నివేదిక రాగానే సహాయం అందిస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కూడా కలిశారు. కొత్తగూడెంతో పాటు వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌లో విమానాశ్రయాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు భూములు, ఇతర వనరులు అందుబాటులో ఉంటే వెంటనే మంజూరు చేస్తామని, త్వరలోనే ఒక బృందాన్ని పంపుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆహార శుద్ధి శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కూడా తుమ్మల కలిసి తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో పాటు బుగ్గపాడులోని యూనిట్‌కు సహకారం అందించాలని కోరారు.

## ప్రజాభవన్ చుట్టూ కంచెలు ఎందుకు?

కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదు' అని కేటీఆర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలపై ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని కేటీఆర్ అన్నారు. సమస్యపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలపై బీఆర్ఎస్ తరపున నిజ నిర్ధారణ కమిటీ నియమిస్తామన్నారు. ఈ కమిటీ గాంధీ ఆసుపత్రిలో మాతా శిశు మరణాలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, ప్రజలకు నివేదిస్తుందని చెప్పారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా తాము ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వం స్వీకరించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమీక్ష చేసి వైద్యంలో నాణ్యత పెరిగేలా చూడాలన్నారు. గాంధీ ఆసుపత్రిలో అనుభవం కలిగిన వైద్యులను బదిలీ చేయడం వల్లే చికిత్సకు ఆటంకం ఏర్పడిందన్నారు.

## వ్యక్తిగత అవసరాలకు ఇసుక పూర్తి ఉచితం

వేయాలన్నారు. చిన్న చిన్న వాగులు, వంకల్లో ఉండే ఇసుకను సమీప గ్రామాల ప్రజలు ఉచితంగా తీసుకెళ్లే విషయంలో ఇబ్బందులు పెట్టవద్దని, వారు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇసుక తీసుకెళ్లగలిగేలా నిబంధనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో అక్రమ రవాణా, అక్రమ మైనింగ్‌కు అవకాశం లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. విజిలెన్స్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. నూతన ఇసుక పోర్టల్ ద్వారా ఇసుక సరఫరాపై వివిధ దశల్లో అనుక్షణం నిఘా ఉంటుందని చెప్పారు. అధికారులు మొదలుకొని రవాణాదారుల వరకు ఎవరూ తప్పులు చేయలేని విధంగా పోర్టల్‌ను రూపొందించినట్లు వివరించారు. మరోవైపు.. ఇసుక సరఫరా విధానాన్ని థర్డ్ పార్టీ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహిస్తుందని చెప్పారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్‌ఫ్రీ నంబరు 1800 599 4599కు లేదా ఈ-మెయిల్ %ఎస్త్రుజా-ఖఅ-ఎశీఎజూశ్రీఖఱత్‌ంఏఋప్త్రశీశీ.ఎశీఎ% ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుంచి తిరిగి సమాచారం అందిస్తారని సీఎంకు మంత్రి వివరించారు. గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ.. రాష్ట్రమంతా ఒకే విధంగా రవాణా చార్జీలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇసుక రవాణా లారీల యజమానులు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తే చర్యలు తీసుకునేలా నిబంధనలను రూపొందించామన్నారు. లారీలకు జీపీఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఉచిత ఇసుక సరఫరాపై ఎప్పటికప్పుడు వినియోగదారుల స్పందన తెలుసుకుంటామని తెలిపారు.

## దేవుడి జోలికొస్తే సర్వనాశనమవుతారు

### ::: మంత్రి లోకేశ్

తిరుపతి, సెప్టెంబరు 19 : 'శ్రీవేంకటేశ్వర స్వామి జోలికొస్తే సర్వనాశనమవుతారని గతంలోనే చెప్పా.. మళ్లీ చెబుతున్నా' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు అవశేషాలు ఉన్నాయని ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారణ అయిందని చెప్పారు. ఈవోగా ధర్మారెడ్డి వచ్చాకే నెయ్యి గోల్‌మాల్ జరిగిందని దుయ్యబట్టారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యానికి బయలుదేరి వెళ్లారు. యువగళం పాదయాత్ర సందర్భంగా 100వ కిలోమీటరు వద్ద డయాలసిస్ ఏర్పాటుకు హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు. అక్కడ శుక్రవారం డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించి.. ప్రజా వేదిక కార్యక్రమంలో లోకేశ్ పాల్గొననున్నారు.

## కశ్మీర్‌లో యువ వికాసం

నిలిపివేయాల్సి వచ్చేది. ఇంటింటి ప్రచారం అసాధ్యమే. ఇప్పుడు అర్ధరాత్రి దాకా స్వేచ్ఛగా ప్రచారం చేసుకోవచ్చు. ఎలాంటి ఆటంకాలు లేవు. ఇక్కడి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్నారు. ఓటు ప్రజాస్వామిక హక్కు, ఆ హక్కుతో చుట్టూ ఉన్న సమాజంలో కోరుకున్న మార్పును సాధించుకోవచ్చన్న భరోసా యువతలో ఏర్పడింది. సాధికారత దిశగా ఇదొక గొప్ప ముందడుగు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు ఏటా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తాం. కుటుంబంలో ఒక మహిళకు ఏటా రూ. 18 వేల చొప్పున ఇస్తాం. ఆరోగ్య బీమాను రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతాం. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆశయం. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు జమ్మూకశ్మీర్ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయి. నూతన జమ్మూకశ్మీర్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్లే ఎన్నికలివి. అందుకే తెలివిగా ఓటు వేయాలి. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి.దశాబ్దాలుగా కొనసాగుతున్న వివక్షకు చరమగీతం పాడుతాం. ఇప్పుడు మన నినాదం అబ్‌కీ బార్.. బీజేపీ సర్కార్" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

## ఏబీసీ ఛైర్మన్‌గా రియాద్ మాథ్యూ


న్యూఢిల్లీ: పత్రికల సర్క్యులేషన్‌ను మదింపు చేసి.. ధ్రువీకరించే ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ఏబీసీ)కి ఛైర్మన్‌గా మలయాళ మనోరమకు చెందిన రియాద్ మాథ్యూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024%-%25 సంవత్సరానికి ఆయన ఏబీసీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. చీఫ్ అసోసియేట్ ఎడిటర్ అయిన మాథ్యూ మలయాళ మనోరమ గ్రూపు డైరెక్టర్ కూడా. మాథ్యూ పీటీఐ వార్తా సంస్థ బోర్డులో కూడా 2009 నుంచి డైరెక్టర్‌గా ఉన్నారు. కరుణేష్ బజాజ్ (ఐటీసీ) డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నిక కాగా, మోహిత్ జైన్ కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. యాడ్ ఏజెన్సీల ప్రతినిధి విక్రమ్ సఖుజా కోశాధికారిగా తిరిగి ఎన్నికయ్యారు. 2024%-%25 సంవత్సరానికి ఏబీసీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్‌లోని సభ్యుల వివరాలు..

**పబ్లిషర్స్ ప్రతినిధులు:** రియాద్ మాథ్యూ (మలయాళ మనోరమ), ప్రతాప్ జి.పవార్ (సకాల్ పేపర్స్), శైలేష్ గుప్తా (జాగరణ్ ప్రకాశన్ లిమిటెడ్), ప్రవీణ్ సోమేశ్వర్ (హెచ్‌టీ మీడియా లిమిటెడ్), మోహిత్ జైన్ (బెన్నెట్, కోల్‌మన్ అండ్ కంపెనీ లిమిటెడ్), ధ్రువ ముఖర్జీ (ఏబీపీ ప్రైవేట్ లిమిటెడ్), కరణ్ దర్డా (లోక్‌మత్ మీడియా ప్రై. లిమిటెడ్), గిరీష్ అగర్వాల్ (డీబీ కార్ప్ లిమిటెడ్). ప్రకటనకర్తల ప్రతినిధులు: కరుణేష్ బజాజ్ (ఐటీసీ లిమిటెడ్), అనిరుధ హల్దార్ (టీవీఎస్ మోటర్స్ కంపెనీ లిమిటెడ్), పార్థో బెనర్జీ (మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్).

**యాడ్ ఏజెన్సీల ప్రతినిధులు:** శ్రీనివాసన్ కె.స్వామి (ఆర్‌కే స్వామి లిమిటెడ్), విక్రమ్ సఖుజా (మాడిసన్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్), ప్రశాంత్ కుమార్ ((గ్రూప్ ఎం మీడియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), వైశాలి వర్మ (ఇనీషియేటివ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్), సేజల్ షా (పబ్లిక్స్ మీడియా ఇండియా గ్రూపు).

## బస్సు చార్జీల్లేవు.. కేసు ఎక్కడున్నా ఒక్కటే!

### విడాకుల కేసులో హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్య



హైదరాబాద్, సెప్టెంబరు 19 : విడాకుల కేసును హైదరాబాద్‌కు బదిలీ చేయాలని ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం అందుబాటులో ఉన్న నేపథ్యంలో బదిలీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. నిర్మల్ కోర్టులో ఉన్న తన విడాకుల కేసును ఎల్‌బీనగర్‌లోని రంగారెడ్డి కోర్టుకు బదిలీ చేయాలంటూ పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల కక్షిదారులు నిర్మల్‌లోనే ఉంటుండటంతో పాటు పిటిషనర్ తొలుత నిర్మల్ అడ్రసనే ఇచ్చారని.. రాష్ట్రంలో మహిళలకు బస్సుచార్జీలు లేనందున.. పిటిషనర్‌కు ఏఇబ్బంది ఉండబోదని పేర్కొన్న ధర్మాసనం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

## బెంగాల్ వైద్యుల సమ్మె పాక్షిక విరమణ

### చాలావరకు డిమాండ్లపై ప్రభుత్వ అంగీకారం.. రేపటి నుంచి అత్యవసర సేవలకు డాక్టర్లు

కోల్‌కతా, సెప్టెంబరు 19 : హత్యాచారానికి గురైన పీజీ వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ 41 రోజులుగా సమ్మె చేస్తున్న బెంగాల్ వైద్యులు ఎట్టకేలకు కాస్త శాంతించారు. ప్రభుత్వం తమ డిమాండ్లలో చాలావరకు ఆమోదించడంతో పాటు, రాష్ట్రంలో భారీ వరదల రీత్యా సమ్మెను పాక్షికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఔట్ పేషంట్ సేవలను మాత్రం అందించబోమని చెప్పారు. మరోవైపు బెంగాల్ సర్కారు వైద్యుల భద్రతకు సంబంధించిన మార్గదర్శకాలను గురువారం విడుదల చేసింది. తక్షణమే అమలు చేయాలని ఆదేశాలిచ్చింది. ఆస్పత్రుల్లో విధుల్లో ఉన్న వైద్యులకు సరిపడా గదులు, వాష్ రూమ్‌లు ఉండేలా చూడడం, సీసీ టీవీలు, తాగునీటి వసతులు కల్పించడం తదితరాలు ఇందులో ఉన్నాయి. వీటిని తక్షణమే సమకూర్చాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, సీబీఐ నివేదికకు ఇంకెంత సమయం తీసుకుంటారని ప్రశ్నిస్తూ వైద్యులు స్వాస్థ్య భవన్ ఎదుట 9 రోజులుగా ధర్నా చేస్తున్నారు. దీనిని శుక్రవారం విరమించి సీబీఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. మరోవైపు తమ డిమాండ్ల అమలుకు సర్కారుకు వారం రోజుల గడువు ఇచ్చిన వైద్యులు, అవి నెరవేరకుంటే మళ్లీ పూర్తిస్థాయి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దయింది. జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనకు సంబంధించి ఆరోపణలతో ప్రస్తుతం సీబీఐ అదుపులో ఉన్న ఘోష్‌ను రిజిస్టర్డ్ మెడికల్ ప్రొసిడింగ్స్ నుంచి తొలగించారు. ఆర్జీకర్ ఆస్పత్రిలో ఆర్థిక అవకతవకలు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎమ్మెల్యే సుదీప్తోరాయ్ విచారణ నిమిత్తం గురువారం ఈడీ ఎదుట హాజరయ్యారు. ఆర్జీకర్ ఆస్పత్రిలో హత్యాచార ఘటనకు సంబంధించి టీఎంసీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆ పార్టీ నేత జవహర్ సిర్కార్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.



## గోవాలో జానీ మాస్టర్ అరెస్టు..

### నేడు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరచనున్న పోలీసులు

### నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన జానీమాస్టర్ భార్య ఆయేషా

నార్సింగ్, సెప్టెంబరు 19 : లైంగిక వేధింపులు, పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీబాషా అలియాస్ జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని.. హైదరాబాద్ తీసుకొస్తున్నామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. జానీ మాస్టర్‌పై ఈ నెల 15న రాయదుర్గం పోలీసస్టేషన్‌లో లైంగిక వేధింపులకు సంబంధించి జీరో ఎఫ్ఐఆర్ కాగా, అదే రోజున నార్సింగ్ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. అనంతరం బాధితురాలి వాంగ్మూలాన్ని సేకరించారని ఆయన వెల్లడించారు. జానీమాస్టర్‌ను శుక్రవారం రాజేంద్రనగర్ కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. కాగా.. జానీ మాస్టర్ భార్య ఆయేషా గురువారం నార్సింగ్ పోలీసస్టేషన్‌కు వచ్చారు. పోలీసులతో మాట్లాడిన అనంతరం ఆమె తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. జానీ మాస్టర్ అరెస్ట్ విషయం తనకు తెలియదని.. తనకు వచ్చిన ఒక ఫేక్ కాల్ గురించి తెలుసుకునేందుకే ఠాణాకు వచ్చానని ఆమె మీడియాకు చెప్పారు. అయితే.. జానీ మాస్టర్ అరెస్టు గురించి పోలీసులు ఆయన భార్యకు సమాచారం ఇచ్చి, పోలీసస్టేషన్‌లో సంతకాలు తీసుకుని పంపించినట్టు సమాచారం.

గ్రామపంచాయతీ కార్యాలయము,
గోవిందం పల్లి గ్రామం, ఓబుల వారి పల్లి
మండలం, అన్నమయ్య జిల్లా

## వేలం రద్దు ప్రకటన

ఇందుమూలముగా యావత్ మందికి తెలియజేయడం ఏమనగా!!

అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం గోవిందం పల్లి గ్రామం పంచాయితీ కార్యాలయము పరిధిలో ముగ్గురాయి టోల్ గేట్ రుసుము వసూలు చేసుకునే హక్కులు కు సంబంధించి బహిరంగ వేలం పాట18/09/2024 తేదీన గాను ఇచ్చిన టెండర్ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయబడినది

**పి కిరణ్ కుమార్**
పంచాయతీ కార్యదర్శి
గోవిందం పల్లి గ్రామం
ఓబులవారిపల్లి మండలం
అన్నమయ్య జిల్లా

**ఎన్ ధనలక్ష్మి**
సర్పంచ్
గోవిందం పల్లి గ్రామం
ఓబులవారిపల్లె మండలం
అన్నమయ్య జిల్లా



# ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

## - జాతీయ కరాటే పోటీలలో మెరిసిన మేలిమి బంగారం జన్ను కావ్య

జనసముద్రం న్యూస్ జమ్మికుంట

దమ్మక కామ్ షటోరియో కరాటే ఆధ్వర్యంలో ఈ నెల 15 ఆదివారం కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పతకం తెలంగాణ కరాటే అసోసియేషన్ చైర్మన్ వసంత్ కుమార్ చేతుల మీదుగా అందుకున్న సంధర్భంగా గురువారం రోజున జమ్మికుంట పట్టణ సీఐ రవి జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన కావ్య మెడలో బంగారు పతకాన్ని వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రవి మాట్లాడుతూ...నేటి సమాజంలో ఆడపిల్లలను బయటికి పంపించలేని తల్లిదండ్రులు ఉన్నప్పటికీ జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతి నగర్ లో నివాసముంటున్న జన్ను రమేష్ మాత్రం తన బిడ్డ కావ్యను నిర్భయంగా గత 8 నెలలుగా హుజురాబాద్ గ్లోబల్ షోటోకాన్ కరాటే దు ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ మాస్టర్ జలీల్ వద్ద ప్రత్యేక కరాటే శిక్షణ ఇప్పించడం అభినందనీయం అని కొనియాడారు.కావ్య జాతీయ కరాటే పోటీలలోనే కాకుండా అంతర్ జాతీయ పోటీలలో పతకాలు తెరుకువచ్చి దేశం గర్వ పడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు.యువతి యువకులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో స్కూల్స్, కాలేజీలకు పంపుతున్నప్పటికి కొంత మంది పిల్లలు జల్సాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని ఆన్నారు..చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన స్పోర్ట్స్, గేమ్స్, కరాటే లాంటి నేర్చుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలలో పాల్గొని తమ తల్లదండ్రులకే కాకుండా ప్రాంతానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.అనంతరం కరాటే మాస్టర్ జలీల్ కావ్య తండ్రి జన్ను రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారులు, గ్లోబల్ షోటోకాన్ కరాటే దూ ఇండియా కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ పాల్గొన్నారు.



# ప్రజా పాలన కాదు ఇది ప్రజా నిర్బంధ పాలన

## బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జంగిలి యాదగిరి

వెల్దండ,సెప్టెంబర్, 20(జనసముద్రం న్యూస్) ప్రజా పాలన కాదు ఇది ప్రజా నిర్బంధ పాలన నిర్బంధాలతో ప్రతిపక్షం గొంతు ఎన్నిరోజులు నొక్కుతారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిర్బంధించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిపక్షంగా కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు ఆపదని వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు. గురువారం ప్రజాభవన్ ముట్టడి సందర్భంగా బిఆర్ఎస్ నాయకులను వెల్దండ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఈ సందర్భంగా జంగిలి యాదగిరి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిలబడుతుందని తెలిపారు.



# కర్లపూడి అయోధ్య గారికి

## నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 19,

మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కర్లపూడి వాసు గారి తల్లి అయోధ్య గారు ఇటీవల మరణించగా ఈరోజు వారి దశదినకర్మకు హాజరై అయోధ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు లికర్నాటి రామారావు, రంగా అప్పారావు, పగిడిపల్లి డేవిడ్, యన్నం కోటేశ్వరరావు, ఆదిమూలం శ్రీనివాసరావు, ఎడ్లపల్లి వెంకటకృష్ణలిపోసేపల్లి శంకర్రావు, పగిడిపల్లి సంజీవయ్య మొదలగువారు నివాళులర్పించారు



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 మెదక్ జిల్లా.

చిన్న శంకరం పేట మండలం గజగట్లపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవులు, మధుసూదన్, శేఖర్ రూ.60,000 విలువైన చెక్కును అతనికి అందించారు.

# రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యల పై హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్: పి.సి. సి.అధ్యక్షులు మహేష్ కుమార్ , హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు గురువారం రోజు హుజురాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మరియు కార్యకర్తలు మరియు మహిళా విభాగం, మరియు ముస్లిం మైనార్టి నాయకులతో కలిసి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. భారతీయ జనతా పార్టీకి చెందిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కానీ మరియు గౌరవ కేంద్ర మంత్రి వర్యులు అమిత్ షా కానీ తెలంగాణ రాష్ట్రమునకు సంబంధించిన బి.జె.పి నాయకులు మరియు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ఇంకా తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు మరియు పార్లమెంటు ప్రతిపక్ష నేత అయినటువంటి రాహుల్ గాంధీపై చేసిన నిరాధరణమైన ఆరోపణలు చేస్తున్న బి.జె.పి. ప్రజా ప్రతి నిధుల నాయకులపై కేసు నమోదు చేయండి.. రాహుల్ గాంధీ ని ఉద్దేశించి మీ నాన్నమ్మకు పట్టిన గతే మీకు పట్టుతుందని రాహుల్ గాంధీ గారిని అనుచిత వాక్యాలు చేస్తూ, అవమానిస్తు,దేశద్రోహిగా ముద్ర వేస్తున్నారు. కావున మా యొక్క కాంగ్రెస్ నాయకుల మనోభావాలు, భంగం కలుగుతున్నందున అలాగే రాహుల్ గాంధీ గారి నాలుక కోస్తే రూ.11,00,000/- ల బహుమతి ప్రకటిస్తూ అసలు బి.జె.పి. నాయకులా, నరరూప నక్షసుల వ్యవరిస్తున్నారు. బి.జె.పి. కేంద్ర మంత్రి రణ్వీర్ బిట్టు మరియు బి.జె.పి. యం.ఎల్.ఏ. తన్వీందర్ సింగ్ శివసేనా ఏక్ నాథ్ సిండే వర్గం, యం.ఎల్.ఏ. సంజయ్ గైక్వాడ్ ఉత్తర్




ప్రదేశ్ యం.ఎల్.ఏ.లు వీరిపై చట్టపరంగా కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అంటు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి,యేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, యండి అఫ్సర్, మిడిదోడ్డి రాజు, కొలిపాక శంకర్, సాయిల్ల రాజు చల్లూరి రాహుల్ గంట కిరణ్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, సమ్మెట సంపత్, సదానందం, ఈరెల్లి సమ్మయ్య, సునిత, సొల్లు సునిత, తదితరులు పాల్గొన్నారు..

# చలో హైదరాబాద్ సచివాలయం ముట్టడి కరపత్రం విడుదల

## ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ, క్రిమిలియర్ కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్. సచివాలయం ముట్టడికి తరలి రావాలని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్, దళిత బహుజన పార్టీ డి బి పి జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 19. ఆదిలాబాద్ లో జరిగిన మీడియా సమావేశం లో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు లిగవ్వల శ్రీకాంత్తో కలిసి పాత్రికేయుల సమావేశం లో కృష్ణ స్వరూప్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఛలో హైదరాబాద్ సచివాలయం ముట్టడి కార్యక్రమం కరపత్రాలను ప్రెస్ క్లబ్ లో విడుదల చేశారు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కోసం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పటేల్ ప్రభుత్వం ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంత్రుల కమిటీని ఏర్పాటు చేసి దళిత సమాజంలో చిచ్చు పెట్టారని విమర్శలు చేసారు. దళిత జాతుల ఓట్ల తో గద్దె నెక్కిన రేవంత్ రెడ్డి దళితుల గిరిజన బహుజనులను విచ్చిన్నం చేసి వీరి భౌశ్యత్ ను దెబ్బతిసారని.. సామాజిక బానిసత్వం నకు కుట్రలు లేపారని అన్నారు రాజ్యాధికారంను సాధించకుండా చేయడానికి వర్గీకరణ పేరుతో దళితుల అభివృద్ధి ని అడ్డుకున్నారని తెలిపారు. వర్గీకరణ పైన సుప్రీం కోర్ట్ ఇచ్చిన రాజ్యాంగం వ్యతిరేక తీర్పు ను ఉపసంహారించికోవాలని కోరుతూ వందకు పైగా దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ లు పెండింగ్ లో ఉండగా.. తొందరపడి వర్గీకరణ కమిటీ ని సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసి దళితుల ద్రోహి గా మిగిలాడని అన్నారు దళితుల గిరిజనుల బహుజనుల ఉమ్మడి రాజ్యాంగం హక్కులను దెబ్బతీయడానికి పూను కున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీని తెలంగాణ లో బొంద పెట్టాలని దళిత గిరిజన బహుజనుల సమాజానికి పిలుపునిచ్చారు. ఈ నెల 30 న చలో సచివాలయం హైదారాబాద్ జరిగే ఆందోళన. నిరసన కార్యక్రమం లో వేలాదిగా పాల్గొని ఎస్సీ. ఎస్టీ జాతుల సత్తా ఈ మనువాద




దోపిడీ మాఫియా పాలకులకు మన సత్తా తెలియజేయవలిసిన సమయం ఆసన్న మైనదన్నారు. వర్గీకరణ వద్దు.. రాజ్యాధికారం కావాలంటూ.. పోరాటాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఎస్సి ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్.ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సూర్య వంశీ విద్యా సాగర్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ విద్యార్థి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సెద్మకి భీమ్ రావు.జిల్లా కార్యదర్శి మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ల రమేష్. దళిత బహుజన పార్టీ డి బి పి జిల్లా అధ్యక్షులు భీమరావు నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు జునుగూరు లక్ష్మణ్ సిపిఐ ఎంల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.జగన్ సింగ్. జాదవ్ శ్యాం సుందర్. ఆజాద్ సమాజ్ పార్టీ ( ఎ ఎస్ పి) జిల్లా అధ్యక్షులు షేక్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో తప్పొప్పుల సవరణ దృష్టి సారించండి

## -కోహెడ ఎంపిడిఓ జీ. క్రిష్ణయ్య

జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 19: (కోహెడ ప్రసాదరావు) ఎన్నికల కమిటీ మార్గదర్శకాల ప్రకారం గ్రామ పంచాయతీ వార్డుల వారిగా ఓటర్ జాబితాలో తప్పొప్పులపై సవరణలకు సెప్టెంబర్ 21 వరకు అవకాశం ఇచ్చి అన్ని గ్రామాల్లో ఓటర్ జాబితా ముసాయిదా ప్రచురణ పూర్తిచేసినట్లు వాటిపై అన్ని రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని ఎంపిడిఓ కిష్టయ్య కోరారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ని ఎంపీపీ కార్యాలయంలో గురువారం ఆయన అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబో యే స్థానిక సంస్థల ఎన్నికలకు గాను ఓటర్ల జాబితా సిద్దం అయ్యిందని తెలిపారు. ఓటర్ల జాబితా తప్పప్పుల సవరణ కూడా పూర్తి అయి తుది జాబితా రూపొందించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిఓ శోభ, సీనియర్ అసిస్టెంట్ మారుతీప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి, ఆవుల మహేందర్, కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల



శ్రీనివాస్, బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు చిట్యాల అశోక్, కాంగ్రెస్ నాయకులు ముంజ తిరుపతి గౌడ్, ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్, తో పాటుగా మండల పరిషత్ సిబ్బంది స్వామీ నాయక్, అనిల్, శరత్, తదితరులున్నారు.

# సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట



జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ బీసీ కాలనీ పోతిరెడ్డి పేట ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ఘనంగా నిర్వహించి చివరి రోజున నిర్వాహకులు దేవుని లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఇట్టి లడ్డు వేలం పాటలో అనేకమంది భక్తులు పాల్గొనగా శ్రీ పున్నమి సాయి కుమార్ తండ్రి ఓదెలు పోతిరెడ్డి పేట స్వామి లడ్డు రూపాయలు 40116 లకు దక్కించుకున్నారు .ఈ సందర్భంగా స్వామివారి లడ్డును పొందిన పున్నం సాయికుమార్ ను శ్రీ చల్లేటి కిషన్ రెడ్డి, శ్రీ చందుపట్ల జనార్ధన్, శ్రీ పోచంపల్లి సమ్మయ్య, శ్రీ పోచంపల్లి శ్రీనివాస్, శ్రీ కంకణాల కనకయ్య ,శ్రీ బొల్లవేనా అజయ్, బుల్లవే నా రాజు, శ్రీ చందుపట్ల రాజమౌళి, శ్రీ చందుపట్ల రాజేందర్, శ్రీ మంతెన సురేందర్, శ్రీ మామిడి రమేష్, శర్మ అభినందించినారు



# పాల బిల్లులు వెంటనే చెల్లించాలి

వెల్దండ,సెప్టెంబర్,20(జనసముద్రం న్యూస్)

పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం పాడి రైతులు ధర్నాకు దిగారు, బిల్లులు చెల్లింపులో విజయ డైరీ అధికారులు జాప్యాన్ని నిరసిస్తూ వెల్దండ పట్టణంలోనే హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై రోడ్డుపై పాలను పరబోసి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తితో జీవనోపాధి పొందుతున్న తాము ప్రతినిత్యం గ్రామాలలో విజయ డైరీకి పాలను పోస్తున్నట్టు తెలిపారు, గతంలో పాల బిల్లులు 15 రోజులకు ఒక్కసారి వచ్చేవని అన్నారు,కానీ ఈ ప్రభుత్వం ఇప్పుడు వేస్తాం అప్పుడు వేస్తాం అంటూ అధికారులు దాటివేత ధోరణి ప్రదర్శిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు



# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 19,మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అచ్చులాపుర్ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్ , కార్యదర్శి కల్పన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మురలీధర్ రావు లు స్మశాన వాటికను సందర్శించి స్మశాన వాటిక లో మరియు చుట్టూ శ్రమ దానం తో ఉన్న చెట్లు తొలగించి బీటీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు ఈజీఎస్ నిధులతో మరమత్తు పనులు చేయాలని అందులో కావాల్సిన సదుపాయాలకు ప్రతి పాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి బండి పోషం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాస వారోత్సవాలు

జన సముద్రం భీమారం: అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందిస్తున్న కొందరు పిల్లలలో వయసుకు తగ్గ బరువు లేనందున ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వారి బరువు ఎత్తు కొలిచి వారికి పౌష్టికాహారం అందజేయాలని అలాగే చిన్నపిల్లలకు ఆహారం పెట్టేట ప్పుడు తల్లులుచేతులు శుభ్రపరచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జైపూర్ మెడికల్ ఆఫీసర్ ముస్తఫా రజిత అప్సర ఏఎన్ఎం ఉమా అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ పాల్గొన్నారు



## మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

జన సముద్రం న్యూస్, భీమారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు గురువారం రోజున గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ 500 కు అందజేస్తామని ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో పథకాన్ని ప్రారంభించినట్టు స్థానిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండి రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు దాడి తిరుపతి అశోక్ యాదవ్ మేడ రవీందర్ రెడ్డి ఎడ్ల శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు




## పసి హృదయాల్లో చిరుమోములు పూయిస్తున్న.... డా. కె. రవికుమార్

### - సహనానికి నిదర్శనం...ప్రచారానికి దూరం



జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 19 (భద్రాచలం) :

చిన్నారులకు అనారోగ్యం సోకితే తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతం. చిన్నారులు వారి సమస్యను చెప్పుకోలేరు, అర్థం చేసుకునే పరిస్థితి కూడా కొంత మంది తల్లిదండ్రులకు ఉండదు. పిల్లలకు ఏదైనా అనారోగ్యం సోకినప్పుడు తమ చిన్నారితో ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు డాక్టర్ను కలిశాక గానీ కుదటపడరు. కానీ అప్పుడే పుట్టిన పిల్లల సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించేది కేవలం పిల్లల వైద్య నిపుణులే. ఏం పర్లేదు తగ్గిపోతుందంటూ చిన్నారులకు వైద్యంతో పాటు తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని, పిల్లల, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు. తన వ్యక్తిగత జీవితాన్ని కూడా త్యాగం చేసి చిన్నారులకు రాత్రనక, పగలనక వైద్య సేవలందిస్తూ ఎన్నో వేల కుటుంబాల జీవితాల్లో సంతోషాన్ని, వెలుగులను నింపుతున్న డా. కె. రవికుమార్ గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం... ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో రేవతి నర్సింగ్ హోంకు భద్రాచలంతో పాటు పినపాక నియోజకవర్గాల నుంచి పలువురు చిన్నారుల తల్లిదండ్రులు వైద్య సేవల కోసం వస్తుంటారు. చిన్నారులకు అనారోగ్యం సోకితే చాలు ఆసుపత్రి పేరు తెలియకున్నా కొందరు 'డా. రవికుమార్' ఆసుపత్రికి వెళ్తున్నాం... వెళ్ళాం అనేలా 'డాక్టర్ రవికుమార్' పేరే ఒక బ్రాండ్గా మారిందంటే అతిశయోక్తి కాదు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం శ్రమిస్తున్న డా. రవికుమార్ సేవలు అనిర్వచనీయమని పలువురు చిన్నారుల తల్లిదండ్రులు కొనియాడుతున్నారు. పసి హృదయాల్లో చిరుమోములు పూయిస్తూ తన జీవితంలో అత్యధిక సమయాన్ని చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కేటాయిస్తూ ఎన్నో వేల కుటుంబాల్లో డా. రవికుమార్ వెలుగులు నింపుతున్నారు. ఎంతో మందికి ప్రాణ ప్రధాతగా నిలుస్తూ... సహనానికి నిదర్శనంగా ఉ ంటూ, ప్రచారానికి దూరంగా ఉండే డా. రవికుమార్ ఏజన్సీ ప్రాంత ప్రజలకు ముమ్ముందు మరిన్ని వైద్యసేవలందించాలని పలువురు చిన్నారుల తల్లిదండ్రులు, ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసి ధూమ్ దామ్ కార్యక్రమాలు నిర్వహించిన TGWWC ఉద్యమ నాయకులు

(జన సముద్రం) న్యూస్ ప్రతినిధి

మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 19:లిగల్ఫ్ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీఓ ను విడుదల చేసిన సారాంశంలో బాగంగా గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రెషియా 2023 డిసెంబరు 7 తర్వాత మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు వర్తింపు గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం కోసం అడ్వయిజరీ కమిటీ ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఉత్తర్వుల జారీతో గల్ఫ్ కార్మికులు వారి కుటుంబలలో ఓకే సారి పండగా వాతావరణం నెలకొందని ఇది పార్టీల ప్రభుత్వము కాదు ప్రజా ప్రభుత్వము అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికీ గల్ఫ్ కార్మికుల సంక్షేమం పైనా ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందని కొనియాడారు అలాగే గల్ఫ్ కార్మికుల మృతుల ఎక్స్ గ్రేసియ అనేది 2023 డిసెంబర్ 7 నుండి కాకుండా తెలంగాన ఆవిర్భావం అయినా అప్పటినుండీ అమలు చేసేలా చొరవ చూపాలని ప్రజా ప్రభుత్వాన్ని " గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య", "గౌరవ అధ్యక్షులు "సేపురి గోపాల్, "రాష్ట్ర ఇంచార్జ్ "ఎరుకల రాజు గౌడ్, "ఉపాధ్యక్షులు" పురంశెట్టి నగేష్, కన్వీనర్ సంద సుదర్శన్, "వర్కింగ్ ప్రెసిడెంట్" అమరగొండ తిరుపతి, "ప్రధానకార్యదర్శి" పెరుగు మల్లికార్జున్, "ప్రధాన సలహాదారులు " మగ్గిడి తిరుపతి, "కోశాధికారి" అమరగొండ మల్లేష్, "కార్యద ర్శులు హస్సన్, "జునుగూరి "నాగరాజు "మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు జావుడల సత్తాన్న "లు కోరారు. అలాగే ప్రభుత్వము చేస్తున్నా ఇలాంటి యెన్నో మంచీ కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలియజేశారు అలాగే దీనికి సహకరించినా గల్ఫ్ కార్మిక ఉద్యమ నాయకులకు ప్రభుత్వ నాయకులకు అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారులి

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేఖర్ రావుకు ట్రస్మా నాయకుల మద్దతు



జన సముద్రం, హుజురాబాద్. త్వరలో జరగబోయే కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వాల్మీకి విద్యాసంస్థల అధిపతి యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మ నాయకులు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావును ట్రస్మా నాయకులు కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ.... యాదగిరి శేఖర్ రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రైవేటు విద్యాసంస్థల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలను వేధిస్తున్న ప్రభుత్వ అధికారుల నుండి కాపాడడం కోసం ప్రభుత్వంతో పోరాటం చేశాడని అన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ఆర్థిక సంక్షోభంలో ఉండగా అందులో పని చేస్తున్న లక్షలాది ఉపాధ్యాయులకు ఉపాధి లేక కూరగాయలు అమ్మడం ఇతర వృత్తులు చేస్తూ పొట్ట పోసుకుంటున్న పరిస్థితులను చూసి అప్పుడున్న సీఎం కేసీఆర్ కు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దయనీయమైన స్థితిని తెలియజేసి వారికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలకు 2000 రూపాయలు 25 కిలోల సన్న బియ్యం ఇప్పించాడని అన్నారు. కరోనా సమయంలో చిన్నపాటి సహాయం కూడా ఇతరులు చేయలేని పరిస్థితిలో ఉన్న సమయంలో ప్రభుత్వంతో మాట్లాడి ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఆయాలు అటెండర్లు డ్రైవర్లకు ఇవి లభించాయని వారన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తమ గొంతు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఉండగా కేవలం ప్రైవేటు రంగంలో పని చేసే వారి సమస్యలు ప్రస్తావించేవారు శాసనమండలిలో ఇప్పటివరకు లేరని యాదగిరి శేఖర్ రావును పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో పని చేసే చిరు ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అందులో పని చేసే ఉద్యోగులు ఉపాధ్యాయులు డ్రైవర్లు ఆయాలు యాదగిరి శేఖర్ రావుకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యజమానులకు అందులో పని చేసే ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం పోరాటం చేసిన యాదగిరి శేఖర్ రావు కోసం ట్రస్మా పాఠశాలలన్నీ బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు సుంకిశాల సంతోష్ రావు జిల్లా నాయకులు హుజురాబాద్ అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్ యాదవ్,మాజీ అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, సంపత్ రావు, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, పాడి విజయపాల్ రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, మంచి కట్ల గోపాల్, పి సతీష్, రవీందర్, విన్సెంట్, వెంగళరావు, కిరణ్ కుమార్, తిరుపతి యాదవ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో అక్రమ నిర్మాణం కూల్చివేత



జన సముద్రం న్యూస్ ప్రతినిధి మంచిర్యాల జిల్లా: సెప్టెంబర్19 తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝులిపి స్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. జిల్లాలకూ హైడ్రాను విస్తరింపజే యాలని సామాన్యులతో పాటు అధికార పక్షనేతలు, డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మాదిరి గానే మంచిర్యాలకు హైడ్రా చేరింది. మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీ మునిసిపా లిటీ,ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై మున్సి పల్ అధికారులు ఈరోజు ఉక్కుపాదం మోపారు. నస్పూర్ మున్సిపాలిటీ లోని 42 సర్వే నెంబర్ లో బీఆర్ఎస్ నేత డీకొండ అన్నయ్య అక్రమంగా ఐదంతస్తుల బిల్డింగ్ నిర్మించారని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఈ బిల్డింగ్ ను పోలీసుల సహాయంతో మున్సిపల్ అధికారులు కూల్చివేస్తున్నారు. ఇంటి యజమానిని ముందస్తు చర్యగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి బంధువులు ఇంటి వద్దకు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని కూడా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.నస్పూర్ మున్సిపల్ కమిషనర్ సతీష్భవన నిర్మాణానికి సర్వే నంబర్ 40 లో అనుమతు లు సర్వే నంబర్ 42 లో చేపట్టారని నస్పూర్ మున్సిపల్ కమిషనర్ సతీష్ తెలిపారు. ఈ విషయమై 2022 నుంచి నోటీసులు ఇస్తున్నా డీకొండ అన్నయ్య పట్టించు కోలేదన్నారు. 15 రోజుల క్రితం సైతం నోటీసులు జరి చేశామని చెప్పారు. పోలీస్ అధికారుల సహాయంతో ఐదంతస్తుల భవనాన్ని ఈరోజు ఎలాగైనా కూల్చి వేస్తున్నామని స్పష్టం చేశారు...

## రాష్ట్రవ్యాప్తంగా రైతులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్.:- జన్నారం



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 18

రైతు రుణమాఫీ మాట నిలబెట్టుకోవాలని రైతులు ఛలో ప్రజాభవన్కు పిలుపునిచ్చిన పాపానికి రుణమాఫీ మాట నిలబెట్టుకోవాలని రైతులు ఛలో ప్రజాభవన్కు పిలుపునిచ్చిన పాపానికి రాష్ట్రవ్యాప్తంగా వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ నిన్న రాత్రి నుంచి రైతులను, రైతు సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టుచేసి పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమైన చర్య.. వారేమైనా దొంగలా, ఉగ్రవాదులా ఇవ్వాళ ఉదయం నుంచి కూడా అనేక చోట్ల అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు సమాచారం అందుతోంది. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇకనైనా ఆపాలి పోలీసుల నిర్బంధకాండతో రైతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్రమంగా నిర్బంధించిన రైతులందరినీ వెంటనే పోలీసులు బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ ముఖ్యమంత్రికి రైతులంటే ఇంత భయమెందుకు.. అన్నదాతలపై ఇంతటి నిర్బంధమెందుకు.. అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందుకే రైతులు ఆందోళన పథం పట్టాడు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా తమకు తామే సంఘటితమై మొదలుపెట్టిన ఈ రైతు ఉద్యమం ఇంతటితో ఆగదు. రైతుల సంఘటిత శక్తి ముందు దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదు వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ నిన్న రాత్రి నుంచి రైతులను, రైతు సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టుచేసి పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమైన చర్య.. వారేమైనా దొంగలా, ఉగ్రవాదులా ఇవ్వాళ ఉదయం నుంచి కూడా అనేక చోట్ల అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుంటున్నట్టు సమాచారం అందుతోంది. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇకనైనా ఆపాలి పోలీసుల నిర్బంధకాండతో రైతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్రమంగా నిర్బంధించిన రైతులందరినీ వెంటనే పోలీసులు బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ ముఖ్యమంత్రికి రైతులంటే ఇంత భయమెందుకు.. అన్నదాతలపై ఇంతటి నిర్బంధమెందుకు.. అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందుకే రైతులు ఆందోళన పథం పట్టాడు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా తమకు తామే సంఘటితమై మొదలుపెట్టిన ఈ రైతు ఉద్యమం ఇంతటితో ఆగదు. రైతుల సంఘటిత శక్తి ముందు దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదు అని హెచ్చరించారు



## ఓటర్ ముసాయిదా సమీక్ష సమావేశం ఖానాపూర్ నియోజకవర్గం

(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 19 జన్నారం మండలంలో ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అందాజా మధ్యాహ్నం 12 గంటల సమయంలో మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షతనతో రెండవ సాధారణ గ్రామపంచాయతీలో ఎన్నికలు 2024 కి సంబంధించిన వార్డువారిగా ఓటర్ లిస్ట్ ముసాయిదా నిమిత్తం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జన్నారం ఎంపీడీవో ఎమ్మార్వో జన్నారం ఎంపీ ఓ జన్నారం మరియు పర్యవేక్షకులు మండలం మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు



## చౌడపూర్ మండలంలోని లింగన్న పల్లి గ్రామంలో నక్కపల్లి కృష్ణయ్యకు డెంగ్యూ వ్యాధి నమోదు అయిన కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబుపేట మెడకల ఆఫీసర్

డాక్టర్ రఫిక్ గారి ఆదేశానుసారంగా గ్రామంలో పర్యటించిన వైద్య సిబ్బంది చిన్న జనసముద్రం న్యూస్19/9/24 ఇంటింటికి తిరుగుతూ ఆలోచన (యాంటీ లార్వా ఆపరేషన్) చేపట్టారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమలను లార్వాదశలోనే తుద ముట్టించాలని, అందుకు అవసరమైనటువంటి నీరు నిల్వ ఉన్న పాత్రలను శుభ్రపరచుకోవాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జ్వరం వస్తే నవాబుపేట ఆసుపత్రికి వచ్చి పరీక్ష చేయించుకో వాలని సూచించారు. గ్రామంలో పరిసరాలను పరిశీలించిన పిదప తీసుకోవాల్సిన చర్యల గురించి గ్రామ కార్యదర్శి వినీల గారికి సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విజయమ్మ సూపర్వైజర్, శరభ లింగం, హెల్త్ అసిస్టెంట్ పుష్ప రాములమ్మ స్థానిక ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు నర్సింగమ్మ నూర్జహాన్జి కమలమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై అద్భుత దృశ్యం

జన సముద్రం న్యూస్ భీమారం: నిజామాబాద్ నుండి జగదల్పూర్ వరకు 63 నెంబర్ జాతీయ రహదారి కలిగి ఉంది భీమారం మండల కేంద్రం గుండా జాతీయ రహదారి పోవుచున్నది ఇంజనీరింగ్ అధికారుల అద్భుతమైన ప్రతిభతో సుమారుగా 70 సెంట్రల్ లైటింగ్ పోల్స్ లో రెండు లైట్లు మాత్రమే వెలుగుతున్నాయి దీనిని చూసిన ప్రజలు వింతగా చూస్తున్నారు మిగతా లైట్లు ఎందుకు వెలుగుతలేవు అని రెండు లైట్లు కోసమే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్న అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి అధికారులు వెంటనే స్పందించి అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని భీమారం ప్రజలు కోరుచున్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న మూఢనమ్మకాలు



జనసముద్రం న్యూస్ భీమారం: భారత దేశంశాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇంకా గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి వివరాల్లోకెళ్తే భీమారం మండల కేంద్రంలో బస్టాండ్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వెళ్లేదారిలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కొబ్బరికాయలు నిమ్మకాయలు రోడ్డుపై పెట్టడం ద్వారా ఆ రోడ్డు గుండా నడిచే ప్రజలు పిల్లలు వృద్దులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు కాబట్టి అధికారులు స్పందించి వెంటనే అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు




# ఆయుర్వేదిక్ డాక్టర్ కోసం ఎదురుచూస్తున్న రోగులు :- జన్నారం

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఆయుర్వేదిక్ డాక్టర్ లేకపోవడంతోప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో నారాయణ ఆయుర్వేదిక్ డాక్టర్ గా పని చేశారు. అయితే ఆయనను ప్రభుత్వం నిజాంబాద్ హెడ్ కోటర్స్ కు బదిలీ చేసింది. కావున మూడు నెలలుగా ఆయుర్వేదిక్ డాక్టర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మోకాళ్ళ నొప్పులకు, తదితర వ్యాధులకు ఆయుర్వేదిక్ వైద్యం మంచిగా పని చేస్తుందని ప్రజలు వాపోయారు. ప్రభుత్వం వెంటనే ఆయుర్వేదిక్ డాక్టర్ ను నియమించాలని వారు కోరారు.



# ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:–భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన ప్రసంగించుకుని మిలాద్ ఉన్నబి సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది . యొక్క ర్యాలీ జలీల్ పుర మజీద్ నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా కుమ్మరివాడ నల్గొండ రోడ్డు మీదుగా మతపరమైన గీతాలపన మరియు జెండాలతో జలీల్ పురా మసీదు వరకూ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవులకి శాంతి సందేశానిచ్చారు శాంతి తోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని ప్రవక్త సూత్రాలను అందించారు. ప్రతి పౌరుడు మహమ్మద్ ప్రవక్త నేర్పిన మాటలు నడిచి మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, కృపాలక సంఘం చైర్మన్ పోతాంశెట్టి వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్నప్రమోద్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్, కాజాం అహ్మద్, గప్పర్ చౌదరి, ముస్తఫా ఖాద్రి, అమీరుద్దీన్, షకీల్, అజీముద్దీన్, సలహా ఉద్దీన్, వాలిబాబా, సుజావుదిన్, రహీముద్దిన్, సాధక్ అలి, తదితరుల పాల్గొన్నారు.




# ప్రజలకు అంగన్వాడీలు చట్టాలపై అవగాహన కల్పించాలి.

## - సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి.

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:సెప్టెంబర్ 19: ప్రజలకు చట్టాల పై అవగాహన కల్పించడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమని సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ ఆవరణలో అంగన్వాడీలకు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అర్పిత మారం మాట్లాడుతూ.....సమాజంలో అనేక రకాల సమస్యలు వాటి ఇబ్బందుల నిర్మూలనకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు అన్ని కుటుంబాలతో ఉండే సత్సంబంధాల వలన ప్రజలకు చట్టాల గురించి నేరుగా అవగాహన కల్పించే అవకాశం లభిస్తుందన్నారు. ప్రతి ఆడబిడ్డ ఒక తల్లిగా, చెల్లిగా, కూతురుగా పోషిస్తున్న పాత్రలు అదేవిధంగా మగవారు కుటుంబాల కోసం చేస్తున్న త్యాగాలను అవగాహన చేసుకుంటే గొడవలే జరుగవని వివరించారు. ముఖ్యంగా సమాజంలో విడాకుల కేసులు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తమ పౌరులుగా రాణించాలంటే చట్టాలతో పాటు స్వీయ నియంత్రణతో కూడిన ప్రవర్తన ఎంతో అవసరమన్నారు. మహిళల కేసుల విషయాల్లో పలువురు అంగన్వాడీల అనుమానాలను న్యాయమూర్తి నివృత్తి చేశారు. మానవత్వంతో చట్టాలకు లోబడి నడుచుకుంటే కేసుల పేరుతో ఇబ్బందులు పడాల్సిన పని ఉండదని వివరించారు. అదే విధంగా సమాజంలో పాత్రికేయులు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత ప్రభావితంగా చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తాము చేయాల్సిన పనులు సక్రమంగా చేస్తే సమస్యలు దాదాపుగా దరిచేరవని, బాధ్యతలు విస్మరించినప్పుడే అనర్థాలు జరుగుతాయన్నారు. తప్పు చేసి బాధపడే కంటే ముందస్తు ప్రణాళికతో జీవితంలో సక్రమంగా నడుచుకుంటే సమస్యలుండవని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త ఇంటింటికి చట్టాల గురించి సమాచారాన్ని చేరవేయాలని కోరారు. అంతకుముందు మంచిర్యాల ఏ జీ పీ సత్య శ్రీలత, న్యాయవాదులు పద్మ, అక్కల శ్రీధర్, లక్షెట్టిపేట ఏ జీ పీ సత్యం, రవీందర్ లు అంగన్వాడీలకు చెక్ బౌన్స్, గృహహింస,వరకట్నం,ఫోక్సో, గంజాయి, భూ హక్కులు, ఆస్తి హక్కులు, పలు ఒప్పందాలకు సంబంధించిన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నేరెళ్ల పద్మ, అక్కల శ్రీధర్, ఏ జీ పీ సత్యం, రవీందర్, ఎస్సై రాజయ్య,జూనియర్ అసిస్టెంట్ నీరజ, సుమారు 50 మంది అంగన్వాడీ లు పాల్గొన్నారు.

# యువత మోదీ జి అడుగుజాడల్లో నడవాలి... బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్

జన సముద్రం జిల్లా ప్రతినిధి,:భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా సేవా మహా యజ్ఞం లో భాగంగా ఎస్,ఎస్,ఆర్ జూనియర్ కళాశాల భువనగిరి లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ రక్తదాన శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు ప్రారంభించి,మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా మహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అత్యధిక ఆదరణ కలిగిన నాయకుడని, భారతదేశంను విశ్వ గురువుగా నిలపడానికి నిర్విరామంగా కృషి చేస్తున్న మహా మనిషిని నరేంద్ర మోడీ జీ, విద్యార్థులు యువకులు దేశభక్తులై జాతీయవనాన్ని పెంచుకొని దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి మన ప్రియతమ ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి అడుగుజాడలో నడవాలి, దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి ,మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా తెలంగాణా బీజేపీ రాష్ట్రంలో 'సేవా పఖ్వాడా'ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 'సేవా పఖ్వాడా' (సేవా పక్షం రోజులు) కొనసాగుతుంది జయంతిని ఈ రక్తదాన శిబిరంలో 74 మంది యువత రక్తం ఇవ్వడం జరిగింది ఈ రక్తదానానికి సహకరించినటువంటి కళాశాల యజమాన్యానికి మరియు విద్యార్థులకు యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞ



జిల్లా కోకన్వీనర్లు బట్టు క్రాంతి, కుక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఊట్కూరి అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, బిజెపి నాయకులు జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి , దయ్యాల కుమారస్వామి, ఫకీర్ రాజేందర్ రెడ్డి, గాదె రాము, మంగు శరత్, దాసరి స్వామి, నందు చారి, కానుకుంట్ల రమేష్, రాళ్ల బండి కృష్ణ చారి కొలిచేలిమ మల్లికార్జున్ కందరిశ్రీధర్, శివప్రసాద్, తాడూరు బాల్ శంకర్, సురేష్ రెడ్డి, ఆత్మకూరు ప్రశాంత్ , బొమ్మ మధు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించి చదువుల తల్లి గా రాణించి చివరికి గుండె ఆగిన చిట్టితల్లి

**చిన్నప్పుడే మరణించిన తల్లిదండ్రులు**

**తమ్ముడు తో కలిసి మోడల్ స్కూల్లో విద్యాభ్యాసం**

**జ్వరంతో పది రోజులు పోరాడిన మహేశ్వరి**

**చివరి తుది శ్వాస విడిచిన ఇంటర్ విద్యార్థి**





మునగాల ప్రతినిధి (జనసమూత్రం న్యూస్): సెప్టెంబర్ 19పేదరికం జయించి, చదువుల తల్లి గా రాణించి, విష జ్వరంతో 10 రోజుల పాటు పోరాడి చివరికి ఆగిన చిట్టితల్లి గుండె...కన్నీటి గాధ.. సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన పగిళ్ల బ్రహ్మయ్య, నాగేంద్రమ్మ భార్య భర్తలిద్దరు గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వారికి కొడుకు, కూతురు, సాయి భార్గవ్(14), మహేశ్వరి (15), అయితే వీళ్ళిద్దరూ వృద్ధురాలైన నాయనమ్మ ఇంటి వద్ద ఉంటున్నారు. అమ్మానాన్న లేకపోయినా అనాధను అన్న భావనలేక, ఆత్మ ధైర్యంతో చదువుల తల్లిగా రాణిస్తూ, పేదరికన్ని జయించింది ఆ చిన్నారి. మునగాల మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న మహేశ్వరి కు 10 రోజుల నుండి విష జ్వరంతో బాధపడుతుంది. ఆదుకునే వాళ్లు ఎవరు లేక చివరకు మహేశ్వరి మృతి చెందింది. ఇలా నీ జీవితం మధ్యలోనే అర్ధాంతరంగా అనారోగ్యంతో ముగిస్తుందని ఊహించలేదని, ఎక్కడ కలిసిన ఆప్యాయతతో పిలిచే నువ్వు మా మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని మునగాల గ్రామస్తులు శోకసంద్రంలో మునిగారు..సహాయం అందించి ఉంటే బ్రతికేది: పచ్చిపాల రామకృష్ణ మునగాల మండలంలో అధికారులు, వ్యాపారస్తులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు ఉన్నప్పటికీ ఆ చిట్టి తల్లి గాధ తెలిసినప్పటికీ ఎవరు సహాయం అందించడానికి ముందుకు రాకపోవడంతో ఆ చిన్నారి చిట్టితల్లి గుండె ఆగిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా ఆ కుటుంబంలో మిగిలిన సాయి భార్గవ్ ను చదువుల్లోనూ, ఆర్థికంగా, ఆదుకోవాలని మునగాల మండల ప్రజలను వేడుకున్నారు.



# కాలనీలో మౌలిక సదుపాయాలకు ఎమ్మెల్యే కృషి

## - నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం

## - ప్రజల సమస్యల కొరకు పాటుపడుతూ ఎమ్మెల్యే కుంభం

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో వార్డు పర్యాటనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఎమ్మెల్యేకు కాలనీ ప్రజలు మరియు ఆర్ బర్రె జహంగీర్ మాజీ చైర్మన్ కృతజ్ఞతలు ఇటీవల కురిసిన వర్షాలకు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డు రాజేందర్ నగర్, జంఖానాగుడ, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకుని పనులు ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డికి ఆ రెండు కాలనీ ప్రజలు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు 8వ వార్డుల్లోని జంఖానగూడ , రాజేందర్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి అక్కడి మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని వెంటనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో గురువారం సంబంధించిన అధికారులు ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఇ ప్పుడు కాలనిలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి చాలా గొప్ప మహెూన్నత వ్యక్తి అన్ని ఆయన కొనియాడారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డికి మున్సిపల్ చైర్మన్ పొతంశెట్టి వెంకటేశ్వర్ల లకు ఆయ కాలనీ ప్రజలు ఉడుత రమేష్, కూర నాగేందర్, సిరిపంగ నాగరాజు, గోపే శివ, రాసాల కరుణాకర్, పిల్లి సాయికుమార్, ప్రజలందరితో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలు

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.19)

జనసముద్రం న్యూస్ రాజాపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా రైతుబంధు మండల అధ్యక్షుడు, గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులుపాల్గొన్నారు.క్రీడాకారులకు మధ్యాహ్న భోజనం తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన గౌటే లక్ష్మణ్ ను శాలువాతో సత్కరించి,ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు మధు శోభారాణి ప్రధానోపాధ్యాయులు సట్టు జయమ్మ మంజులా రెడ్డి తదితరులున్నారు.



# విద్యారంగంలో పత్రికా రంగంలో గాయం శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

## - బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి ధరావత్ రవి

మునగాల ప్రతినిధి (జన సముద్రం న్యూస్): సెప్టెంబర్ 19

మునగాల మండల కేంద్రానికి చెందిన గాయం శ్రీనివాస్ రెడ్డి విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు గురువారం నాడు గాయం శ్రీనివాస్ రెడ్డి పెద్దకర్మ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి ధరావత్ రవితో కలిసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి కోదాడ ప్రాంతంలో వివిధ కళాశాలలో జువాలజీ లెక్చరర్ గా సేవలందించి ఎంతోమంది విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేశారని అలాగే వివిధ పత్రికలతో పాటు ఎలక్ట్రానిక్ మీడియా నినాదం జర్నలిస్ట్ గాను పేదవాళ్ల కన్నీటి గాదను పత్రికా రంగంలో చూపించి సమస్య పరిష్కారం కోసం కృషి చేశారని సమాజంలో మార్పు కోసం ఎప్పుడు తాపత్రయపడేవారు అని వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని నా చిన్ననాటి గురువుగా శ్రీనివాస్ రెడ్డి ఎప్పటికీ రుణపడి ఉంటానన్ ఆయన తెలిపారు ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యం కలిగించాలని ఆకాంక్షించారు



# పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే విధులు బహిష్కరిస్తాం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ కి మరియు డిపిఓ సునంద మేడం కి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని మరియు ఇన్సూరెన్స్ అమలు చేయాలని ఈరోజు మెమోరం ఇవ్వనైనది.అదే విధంగా ఈరోజు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ.గణపతి రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే అమలు చేయాలని అదేవిధంగా ఇన్సూరెన్స్ కూడా ఎండిఓ లకు ఎంపీ ఓ పంచాయతీ సెక్రెటరీ సర్కులర్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వము వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవో 51 సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి.ప్రభుత్వం ప్రకటించిన పది లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి.పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లిం చాలి డిమాండు చేశారు.ముఖ్య నాయకులు రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వరయ్య, రెడ్డబోయిన శంకర్, మాంద్ర శీను, పాపయ్య, హనుమంతు, సువర్ణ, పెంటమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.







## మహిళ కానిస్టేబుల్ కుమారి శ్రావణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన KT దొడ్డి ఎస్సై శ్రీనివాస్

జనసముద్రం చిన్నంబావి/ సెప్టెంబర్ 19 నిన్న నాగార్జున సాగర్ దగ్గర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన %ఖు% దొడ్డి పోలీస్ స్టేషన్ మహిళ కానిస్టేబుల్ కుమారి శ్రావణి పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారి అదేశాల మేరకు దొడ్డి ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బంది తో కలిసి వారి స్వగ్రామం అయిన పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో పూలమాల చేసి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై గారు గారు మాట్లాడుతూ.. 2020లో పోలీసు శాఖలో నియామకమై సేవలను అందించారని, శ్రావణి మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అని అన్నారు. అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేసి వారి తల్లిదండ్రులను ఎస్సై ఓదారుస్తూ వారికి అన్ని విధాలుగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలియజేశారు.

## క్రీడలను విజయవంతం చేయండి



జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 (భద్రాచలం):భద్రాచలం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు నేటి నుండి జరిగే మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మండల క్రీడల కన్వీనర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి పద్మ కోరారు. 20వ తేదీన బాలికలకు, 21వ తేదీన బాలురకు మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఇతర వివరాలకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. రమేష్ 8074606654 ద్వారా సంప్రదించాలని తెలియజేశారు



## పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ఆరోపించారు. మండలంలోని పెద్ద కురుమపల్లె గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం 125వ బూతులో గ్రామశాఖ అధ్యక్షులు పులి కనుకయ్య, సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో నెరవేర్చడం లేదన్నారు. 200లకు పై చిలుకగా సభ్యత్వ నమోదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ కుమార్ మాజీ ఎంపీపీ వాసాల రమేష్ ప్రోగ్రాం ఇంచార్జ్ జాడి బాల్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పెరిక శ్రావణ్ మొగిలి సారయ్య గొల్ల గట్టయ్య ఏలేటి తిరుపతి రెడ్డి తొట్ల తిరుపతి శక్తి కేంద్ర ఇన్చార్జ్ గన్ను నరసింహారెడ్డి సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిండి బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

జనసముద్రం సెప్టెంబర్ 19: డిండి:-

రుణమాఫీ కాని రైతుల ప్రజాభవన్ ముట్టడికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకై గురువారం ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న నేపథ్యంలో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వందశాతం రుణమాఫీ చేస్తామని చెప్పి చాలా మంది రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశాడన్నారు.ప్రభుత్వం అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.రైతులు అందరు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు.కాంగ్రెస్ పాలనలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం పూర్తిగా అణచివేస్తున్నదని ఆరోపించారు.అరుగ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిలో గిరమోని శ్రీనివాస్, బలముల తిరుపతయ్య,గుర్రం సురేష్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ బాసీత్,ఎస్.కె పీర్ మహమ్మద్,మునగపాటి శ్రీను, బల్మూరి లక్ష్మయ్య,మహమ్మద్ జహంగీర్ ఉన్నారు.

# తిరుమలేశ”... వాళ్ల పాపాల పండాయి అయ్యా

**ఢిల్లీలోని ఆల్ఫా సంస్థకు అప్పగించాలని, ఆ ముగ్గురు కోరగా...!! వారు "నెయ్యికి బదులు" జంతువుల నూనెను వాడారు... అంటున్న "ఓవి రమణ"...??**

**వై వి సుబ్బారెడ్డి.. భూమన కరుణాకర్ రెడ్డి.. ధర్మారెడ్డి.. తప్పులకు "జగన్ రెడ్డి" శిక్ష అనుభవించక తప్పదు, అంటున్న టీటీడీ పాలకమండలి సభ్యుడు.. "ఓవి రమణ".. చెప్పుకొచ్చారు**

**100 కోట్లు పైబడి హిందువులున్న...ఈ "భారతదేశంలో"... ఇటువంటి కీచుకులని వదిలి పెట్టకూడదు... అంటున్న తిరుమలేశుని భక్తులు**

**సిబిఐ ఎంక్వైరీ వేసి, ఎటువంటివారినైనా వదలకుండా... ప్రజల మధ్యలో... "ఉరితీయాలి"... అంటూ, ప్రభుత్వాన్ని కోరుతున్నాము.. అంటున్న ఆ తిరుమలేసిన భక్తులు**










అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 19 జన సముద్రం న్యూస్ మునుపున్న వైసీపీ గవర్నమెంట్... తిరుమలలో ఎన్ని అరాచకాలు చేయాలో అన్నీ చేశారని తేలిపోయింది... చివరికి తిరుపతి తిరుమల లడ్డూ ప్రసాదాన్ని కూడా అపవిత్రం చేశారు...! వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ క్వాలిటీ అత్యంత ఘోరంగా ఉండేది.. దానికి కారణం ఏమిటో చంద్రబాబు బయట పెట్టారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును కలిపారని చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి వాడాల్సిన తిరుమల ప్రసాదంలో జంతువుల కొవ్వును గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం వాడినట్లుగా చంద్రబాబు కూటమి సమావేశంలో చెప్పారు.... జగన్ హాయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో యానిమల్ ఫ్యాట్ వాడితే.. తాము అధికారంలోకి రాగానే అన్నీ నాణ్యమైన పదార్థాలతో లడ్డూ ప్రసాదాన్ని తయారు చేయిస్తున్నామన్నారు... చంద్రబాబు మిగతా విషయాలు చాలా చెప్పారు కానీ.. తిరుమలలో జరిగిన ఈ ఘోరం అంశం మాత్రం వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. వైసీపీ హయాంలో సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి పెత్తనం సాగేది. వీరు ముగ్గురూ అన్య మతస్తులన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రసాదం తయారీకి ఉపయోగించే పదార్థాల విషయంలో అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. మంచి క్వాలిటీ నెయ్యి ఇచ్చే వారిని తొలగించారు. తమ ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారు. వారు యానిమల్ ఫ్యాట్ ను పంపారని తాజాగా పరిశోధనల్లో తేలింది దాంతో ఆ కాంట్రాక్టర్లను ఆపేయించారు.. ఈ విషయం ఇప్పటి వరకూ బయటకు రాలేదు. చంద్రబాబు బయట పెట్టడంతో .. శ్రీవారి భక్తుల్లో విస్తృత చర్చ జరగనుంది. ఇలాంటివన్నీ బయటకు వస్తాయన్న కారణంగా కొద్ది రోజులుగా తిరుమలను టార్గెట్ చేసుకుని ఫేక్ న్యూస్ ప్రసారం చేస్తున్నారు. ఇష్టం వచ్చినట్లుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. తిరుమలలో గత ఐదేళ్ల కాలంలో అత్యంత ఘోరమైన పనితీరు ఉండేది.. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం దారిలో పెట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర గవర్నమెంట్ స్టేట్ గవర్నమెంట్ మేలుకొని.. "ఇటువంటి నీచమైన మృగాలను, ప్రజల మధ్యలో ఉరితీయాలని 100 కోట్ల హిందూ ప్రజానీకం కోరు కుంటుంది" అని... ఆ తిరుమలేసిన భక్తులు, ప్రజలు, విశ్లేషకులు, ధర్మకర్తలు, భారత దేశంలో ఉన్న ప్రజానీకం కోరుకుంటుంది...



## జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు మాచర్ల సెంటాన్స్ విద్యార్థి ఎంపిక.

జన సముద్రం న్యూస్ మాచర్ల సెప్టెంబర్ 19.

ఈనెల 15 16 తేదీలలో అనంతపురంలో, ఎస్కే యూనివర్సిటీలో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఉమ్మడి 13 జిల్లాల సెలక్షన్ పోటీలు జరిగినాయి. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుండి సుమారు 250 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ యొక్క సెలక్షన్లో మాచర్ల సెంటాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి ఏ. అగస్త్య ఆనంద్ ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి నవంబర్ 8 నుండి 12వ తేదీలలో జమ్మూకాశ్మీర్లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో పాల్గొంటాడు. ఈ సందర్భంగా సెయింటాన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత, విద్యార్థి ని స్కూల్లో ప్రత్యేకంగా అభినందించినారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ తుమ్మ సుజాత మాట్లాడుతూ, చదువుతోపాటు ఆటలలో బాగా రాణించాలని స్కూలుకి, తల్లిదండ్రులకు మరియు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ పి. ఈ. టి మత్తే కుమార్, ప్రతాప్, ఉపాధ్యాయులు సంతోష్ ,ప్రకాష్ వెంకట్, వినేష్షార్ రాజు వరప్రసాద్,నాగేశ్వరరావు, మణికంఠ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కి 10లక్షలు విరాళం అందించిన చిరుమామిళ్ళ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల. రాష్ట్ర సచివాలయంలో గౌరవ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పేదవాళ్లకు తమ వంతు సహాయంగా రూ 10,0000/- (అక్షరాల పది లక్షల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళముగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు

రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,19 జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.అలాగే తరగతి గదుల్లో ఫ్యాన్లు,లైట్లు సక్రమంగా లేవని ప్రిన్సిపాల్ పై ఆగ్రహించారు.రెండు రోజుల్లో అన్ని తరగతి గదుల్లో ఫ్యాన్లు,లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పాఠశాలలో నెలకొని ఉన్న తాగినీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రహరీ గోడ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.అలాగే పిల్లలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఆర్ ఓ ప్లాంటు ఏర్పాటు చేస్తామన్నారు.







## బొమ్మవరం గ్రామంలో, స్వచ్ఛత హి - సేవా హై పోగ్రాం నిర్వహించారు

**ఈ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు గడ్డం చెంగల్ రాజు, పాల్గొనడం జరిగినది**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 19 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో బొమ్మవరం గ్రామ పంచాయతీ నందు గల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు జరిగిన స్వచ్ఛత హి- సేవా హై ప్రోగ్రాం లో భాగంగా స్వచ్ఛత మరియు పరిశుభ్రత గురించి చేసిన ప్రతిజ్ఞ నకు గౌరవనీయులు ఈవో పి ఆర్ డి సర్ శ్రీ రామ్మోహన్ రెడ్డి , టిడిపి నాయకులు శ్రీ గడ్డం చెంగల్ రాజు , పంచాయతీ సెక్రటరీ కె. బాల సుబ్రమణ్యం ,సచివాలయం సిబ్బంది మరియు స్కూల్ సిబ్బంది హాజరు అవ్వడం జరిగినది.




## స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమంలో భాగంగా పల్లెగుంత లో మానవహారం, భారీ ర్యాలీ

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా,గురజాల.

గురజాల మండల పరిధిలోని పల్లె గుంత గ్రామం లో ఐటీసీ మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈనెల 17 వ తేదీ నుండి వచ్చేనెల 2వతేది వరకు జరిగే "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమం లో భాగంగా గురువారం రోజు గురజాల మండల పరిధిలోని పల్లెగుంత గ్రామం లో మానవహారం మరియు భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమం లో సి ఓ మాడెబోయిన గురు ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి భాద్యత అని, ఈకార్యక్రమం దేశావ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని, ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని, ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యడవల్లి స్వరాజ్య లక్ష్మి , గ్రామ పెద్దలు జాస్తి ప్రకాష్ రావు ,పంచాయతీ కార్యదర్శి తెడ్ల గురు ప్రసాద్ , సచివాలయం సిబ్బంది సలీం భాషా, భూసాని రామకోటేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశ కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు , హరిత రాయబారులు, పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా APMRPS అధ్యక్షుడిగా మద్దిరేవుల రామాంజనేయులు




కడప టౌన్ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ ,19 రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ సమక్షంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాదిగలకు అండగా ఉంటామని తెలియజేశారు.
జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగలకు అండగా ఉండడమే కాకుండా మాదిగలు రాజకీయ , ప్రాధాన్యత కల్పించి విజన్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా అధ్యక్షునిగా సహకరించిన తప్పిట హరిబాబు, కడప జిల్లా అధ్యక్షులు శివ, రమణ, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంతిమ దశలో ఉన్న....ఆక్వారంగా అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కృషి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సెప్టెంబర్.19. పామర్రు మండలం పెదమద్దాలిలో శామ్ ఆక్వా ఎక్స్పోర్ట్స్ కంపెనీ వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా బోడే ప్రసాద్... ఆక్వా రైతులతో కలిసి పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. శామ్ ఆక్వా ఎక్స్పోర్ట్స్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా శామ్ ఆక్వాను ప్రారంభించిన అనంతరం.... నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో మాట్లాడిన ఎమ్మెల్యే రాము. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ఆక్వాకు మంచి రోజులు వచ్చాయి....

**సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

అండగా ఉంటానని... ఆక్వా రైతులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర ప్రవేశపెట్టి...... సామాన్య మత్స్యకారుల పొట్ట కొట్టింది. గత ఐదేళ్లుగా ఆక్వా రంగాన్ని జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసింది...... రైతాంగం దారుణంగా నష్టపోయారు....ఆఖరికి నాణ్యమైన సీడ్ కూడా రైతులకు అందకుండా చేశారు. అన్ని ప్రతికూలతలు దాటుకొని పంట పండించిన.... ప్రభుత్వ సిండికేట్లతో ధర లేక రైతులు మోసపోయేవారు. ఏపీలో ఆక్వారంగాన్ని ప్రోత్సహించేలా ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుంది. గుడివాడ నియోజకవర్గంలో ఆక్వారంగా అభివృద్ధికి సీఎం చంద్రబాబును కలుస్తా. గుడివాడ ప్రాంతంలో ఆక్వా హబ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా.

## మాచర్లవాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.

### అన్ని దానాల కెల్లా రక్తదానం గొప్పది : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ కె. శివ సుబ్రహ్మణ్యం.




జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 19. అన్ని దానాల కెల్లా రక్తదానం చాలా గొప్పదని, వాసవి క్లబ్ ఇంటర్నేషనర్ వి204 ఎ గవర్నర్ కె. శివ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో, మెగా రక్తదాన శిబిరాన్ని గవర్నర్ శివ సుబ్రమణ్యం ప్రారంభించారు. స్థానిక న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి, గవర్నర్ శివ సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ, డిస్టిక్ 204ఎ లో, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. వాసవిఇంటర్నేషనల్అధ్యక్షులురవిచంద్రన్ పిలుపుమేరకు, వాసవి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సేవా సంస్థలు ఉన్నాయని. వాటిలో సేవారంగంలో వాసవి క్లబ్ ముందంజలో ఉందన్నారు. ముందుగా స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో గవర్నర్ ప్రత్యేక పూజలు, అనంతరం వాసవి వయో వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలు బహుకరణ, గోమాతకు పశుగ్రాసం పంపిణీ, వృద్ధులకు కళ్ళజోళ్ళు, కాయలు రొట్టెలు పంపిణీ చేశారు. గవర్నర్ శివ సుబ్రమణ్యమును దుశ్శాలతో సత్కరించి మెమెంటు బహుకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాచర్ల అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, క్యాబినెట్ సెక్రెటరీ సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ మేడం నాగేశ్వరావు, జోన్ చైర్మన్ వంకాయల కృష్ణారావు, వాసవి క్లబ్ మాచర్ల శాఖ కార్యదర్శి పందిరి నరసింహారావు, ఉప కార్యదర్శి బొచ్చు రాజ్ కుమార్, కోశాధికారి చుండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 100రోజుల కూటమి పాలన ప్రజా ఆమోదయోగ్యం



లక్కిరెడ్డి పల్లె రాయచోటి నియోజకవర్గం జనసముద్రం సెప్టెంబర్ 19
కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా లక్కిరెడ్డిపల్లె యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ నూతనంగా ఏర్పడిన టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇచ్చిన హామీలలో మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక, అవ్వ తాతలకు వెయ్యి రూపాయలు పెంచి 4000 పెన్షన్ చేయడం, ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతం వేయడం, వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనడం, ఫ్రీ సిలిండర్లు దీపావళి పండుగ రోజు నుంచి ఇస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయం అని ఆయన తిలిపారు వంద రోజులు ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు

## తాళ్లపల్లి గ్రామంలో జరిగిన “స్వచ్ఛతా హి సేవా” కార్యక్రమం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం. తాళ్లపల్లి గ్రామం లో “స్వచ్ఛతా హి సేవా” గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ , గ్రామ సర్పంచ్ పసుపులేటి బ్రహ్మనాయుడు , వి డి ఓ కోటేశ్వరరావు , హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీను నాయక్ , పంచాయతీ సెక్రెటరీ వెంకట్రామయ్య , సంఘమిత్ర రీసెర్చ్ ట్రైనింగ్ అండ్ కన్సిలేటెన్సీ సర్వీసెస్ మేనేజర్ యం.కోటేశ్వరరావు మరియు సచివాలయం సిబ్బంది శానిటేషన్ వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. గురువారం జరిగిన కార్యక్రమ%శీ% ప్రజలతో, స్కూల్ విద్యార్థులతో, స్కూల్ టీచర్స్ తో, శానిటేషన్ వర్కర్స్ తో, సచివాలయ సిబ్బందితో సంఘమిత్ర రీఛార్జ్ ట్రైనింగ్ అండ్ కన్సలెంటెన్సీ సర్వీసెస్ వారు నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమం చేయడం జరిగింది. శానిటేషన్ వర్కర్స్ తో చెత్త కుప్పలు, మురికి కాలువలు క్లీన్ చేయించడం, స్కూలు మాస్టర్స్, టీచర్స్, విద్యార్థులు మరియు ప్రజలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు.

## 25వ వార్డు లింగాపురం కాలనీ లో పిచ్చి మొక్కలు తొలగింపు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల. పట్టణంలోని 25వ వార్డు లింగాపురం కాలనీ లో సైడ్ కాల్వల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ కార్మికులు గురువారం తొలగించటం జరిగింది. ఈ పనిలో భాగంగా 25వ వార్డు దొడ్డా చందు మరియు సచివాలయ సిబ్బంది పిచ్చి మొక్కలు తొలగింపు ప్రక్రియ ను దగ్గరుండి పర్యవేక్షించారు.

## టీడీపీ కార్యకర్త ను పరామర్శించిన చిరుమామిళ్ళ



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల. గుంటూరులోని అమర్నాథ్ హాస్పిటల్‌లో మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త, మైనారిటీ నాయకుడు పఠాన్ బాబు ఖాన్ తన కాలుకి శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు అతన్ని పరామర్శించటం జరిగింది. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన చిరుమామిళ్ల మధుబాబు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల. విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్‌శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాద పూర్వకంగా ఉండవల్లిలోని వారి నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు గురువారం కలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధుబాబు తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా యస్ పి జగదీష్ ని కలిసిన టి డి పి యమ్ యల్ ఏ గుమ్మనూరు జయరాం



జనసముద్రం న్యూస్
సెప్టెంబర్ 19 ( పామిడి )
అనంతపురంజిల్లా,గుంతకల్లునియోజకవర్గం శాసనసభ్యులు, గుమ్మనూరుజయరాం, గురువారంఅనంతపురంజిల్లాఐ.పి.ఎస్, జగదీష్,ఎస్పీనిమర్యాద పూర్వకంగాకలిశారు. అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఉన్న ఎస్పీ కి పూల మాలను వేసి పుష్ప గుచ్ఛం నీ అందజేసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొలం దగ్గరికి వెళ్లిన రైతు మృతి



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 మెదక్ జిల్లా. చిన్న శంకరంపేట్ గ్రామానికి చెందిన నిద్రబోయినయాదగిరి వయస్సు 41సంవత్సరాలు ఈరోజు ప్రొద్దున 6:30 ఇంటి నుండి తన పొలం దగ్గరికి వెళ్లే మార్గంలో ఒడ్డు పైనుండి పాడి మృతి చెందాడు.మృతుని భార్య అంజమ్మ పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసినట్లు శంకరంపేట్ si నారాయణ తెలిపారు

## డిండిలో ఘనంగా అన్నదానం,నిమజ్జన కార్యక్రమాలు




జనసముద్రం సెప్టెంబర్ 19: డిండి:
గణనాధుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీలో నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించి,అభి షేక్ (సోను) సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని శివ పార్వతి గణేష్ ఉత్సవ కమిటీ,శ్రీరాం నగర్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో గణనాధునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పండపాల వద్ద నిర్వహించిన ఉట్లు కొట్టుట,లడ్డు పూజా సామాగ్రి వేలంపాట అనంతరం డబ్బుచప్పుళ్ళు,డీజే పాటలతో గ్రామంలో గణనాధుని ఊరేగింపు నిర్వహించి,ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,ప్రజలు, చిన్నారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

జనసముద్రం సెప్టెంబర్ 19: డిండి :
దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కులను దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు,డిండి తహసిల్దార్ ఆంజనేయులు,ఆర్ ఐ శ్యామ్, నాయకులు లక్పతి నాయక్, కిన్నెర హరికృష్ణ,బాదమోని శ్రీనివాస్ గౌడ్,గంగిడి ఆనంద్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్నారై ప్రశాంత కుమారి అన్నదానం




రైల్వే కోడూర్
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 19. తెలుగుదేశం పార్టీ ఎన్నారై ప్రశాంత కుమారి సూపర్ మార్కెట్ వారి ద్వారా అందించిననిత్యవసరసరుకులతో ప్రత్యేక అన్నదానం19-09-2024 మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు జరిగినది. జీవనజ్యోతి ఆనంద నిలయంలో చిన్నారులు, వయో వృద్ధులు, దివ్యాంగులు, బాల బాలికలు, మరియు బాటసారులు ఆకలి తీర్చుకొన్నారు. ఇలాగే సేవాభావంతో దయ దాతృ హృదయంతో అన్ని రాజకీయ పార్టీల వారు అన్ని ప్రాంతాల వారు అన్ని వర్గాల వారు అన్ని మతాలవారు నిత్యవసర సరుకులు అందించి గొప్ప అన్నదానం జరిపించు అవకాశం జీవనజ్యోతిఆనందనిలయంవారుకల్పిస్తున్నారు.సంప్రదించవలసినఫోన్ నెంబర్స్:9703105755,9014184279,9030068619,9440883354,8688069374, 8501005384.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన పామిడి యన్ డి ఏ మరియు కూటమి నాయకులు రాష్ట్ర వైద్య విద్య , ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు,



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 19 ( పామిడి ) అనంతపురం జిల్లా, పామిడి పట్టణం లో ఉన్న బిజెపి నాయకులు,కార్యకర్తలు, గురువారం, అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు రాష్ట్ర వైద్య విద్య , ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు,సత్య కుమార్ యాదవ్” మరియు ఎమ్మెల్యే బండారు శ్రావణి, మరియు అనంతపూర్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్,పామిడి బి జె పి మండల అధ్యక్షుడు చౌహాన్ అంజి నాయక్, పామిడి మండల బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పూజారి లక్ష్మీదేవి, తదితర కార్యకర్తలు కలిసి వారికీ పుష్పగుచ్చం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## త్వరలో ఏపీ రాష్ట్రంలో వాటర్ స్పోర్ట్స్ మరియు క్రూయిజ్ కు పెట్టుబడులకు సన్నాహం




19-09-2024: జనసముద్రం న్యూస్
విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ
ఈరోజు 19.09.2024, భారతదేశంలోని వియత్నాం రాయబారి గుయెన్ థాన్ హై, కన్నెగంటి విజయ్ మోహన్ నేతృత్వంలోని ఏపీటీఎఫ్-ఏపీ టూరిజం ఫోరమ్ మరియు అడ్వెంచర్ టూరిజం ప్రెసిడెంట్ డాక్టర్ తరుణ్ కాకాని తో కలిసి టూరిజంపై వివరంగా చర్చించారు. ముఖ్యం గా భారత దేశం నుండి 3.92 లక్షల మంది టూరిస్ట్ లు వచ్చారని, ఇప్పుడు వియత్నాం నుండి భారతదేశానికి కూడా అదే స్థాయిలో టూరిజం ని పెంచే దిశగా ప్రయత్నాలు చేపట్టాలని ఏపీటీఎఫ్ అధ్యక్షులు కన్నెగంటి విజయమోహన్ కోరారు. 976 చదరపు కిలోమీటర్లు తీర ప్రాంతంకలిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వాటర్స్పోర్ట్స్ కి , క్రూయిజ్ కి అనువైన ప్రదేశం అని ఆ రంగం లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. టూర్స్ అండ్ ట్రావెల అసోసియేషన్ విజయవాడ అధ్యక్షులు శ్రీనివాస్ చిట్టూరి , ప్రశాంతి , తాతరావు కూడా పాల్గొన్నారు. వియత్ జెట్ ఎయిర్లైన్స్ ద్వారా డైరెక్ట్ ఫ్లైట్స్ ఏర్పాటు చేసేదిశగా ప్రయత్నిస్తామని వియత్నాం వారు తెలియచేశారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో ని బుద్దిస్ట్ సర్క్యూట్ ని తమ పౌరు ల కు తెలియచేస్తామని చెప్పారు. అమరావతి లో వైజాగ్ లో ఫామ్ ట్రిప్స్ ఏర్పాటు చేసి కామన్ కమిటీని కూడా ఏర్పాటు చెయ్యటానికి ప్రయత్నిస్తామని చెప్పారు. అనంతరం న్గుయెన్ గారికి విజయమోహన్ మరియు కాకాని తరుణ్ మొక్క ను అందచేశారు.

## అక్టోబరు 3 నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, విజయవాడ. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించడంతో పాటు ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు.
ఇంద్రకీలాద్రిపై అక్టోబరు 3 నుంచి 12 వరకు నిర్వహించనున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్,సీపీరాజశేఖర్‌బాబు, ఎమ్మెల్యే సుజనాచౌదరి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మూలా నక్షత్రం రోజు అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.
అక్టోబర్ 3 - బాలా త్రిపురసుందరిదేవి,అక్టోబరు 4 - గాయత్రీ దేవి,అక్టోబరు 5 - అన్నపూర్ణ దేవి,అక్టోబరు 6 - లలిత త్రిపుర సుందరి దేవి,అక్టోబరు 7 - మహాచండీ దేవి,అక్టోబరు 8 - శ్రీమహలక్ష్మి దేవి,అక్టోబరు 9 - సరస్వతి దేవి (మూలా నక్షత్రం), అక్టోబరు 10 - దుర్గాదేవి,అక్టోబరు 11 - మహిషాసుర మర్దిని, అక్టోబరు 12 శ్రీ రాజరాజేశ్వరిదేవి గా అమ్మవారు దర్శనమివ్వనున్నారు.

## ఏపీ లో కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో ప్రజా పాలన : కంభంపాటి అనిల్ కుమార్



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల. సియం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 2024 జూన్ 12వ తేదీన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనా బాధ్యతలు చేపట్టిందని మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు. గురువారం తో 100రోజులు ఈ ప్రభుత్వం పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురించి మాట్లాడుతూ అంతకుముందు ఐదేళ్ల జగన్ పాలన వల్ల సంక్షోభంలో కూరుకుపోయిన మాచర్ల ని 100 రోజుల్లోనే మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఒక కొలిక్కి తెచ్చారని కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు.

# పిల్లల మానసిక,శారీరక అభివృద్ధి కి క్రీడా నైపుణ్యాలు ఎంతో అవసరం

## -బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే.మధుబాబు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 19:

పిల్లల యొక్క మానసిక శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని గురువారం బోనకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. మధుబాబు, విద్యాశాఖ నోడల్ అధికారి దామాలా పుల్లయ్య అన్నారు. చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారం తో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల మండల స్థాయి క్రీడా కార్యక్రమాలను స్థానిక చిరునోముల హైస్కూల్ నందు వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుబాబు మాట్లాడుతూ... పిల్లలకు చదువుతోపాటు క్రీడా శిక్షణ ఎంతో అవసరమని ఈ క్రీడలలో నిరంతరం సాధన చేస్తున్నట్లయితే పిల్లలు శారీరకంగా బలవంతులుగా తయారయ్యి దాని ద్వారా మానసిక అభివృద్ధి చెందుతుందని తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలలో ముందుండే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు.




ఈ సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.మరోముఖ్యఅతిథిపుల్లయ్యమాట్లాడుతూ... తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల యందు బోధనతోపాటు ప్రతిరోజు క్రీడల కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి బాల బాలికలకు వేర్వేరుగా క్రీడా నైపుణ్యాలు నేర్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఈ మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థను అభినందించారు. ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ... తమ సంస్థ బోనకల్ మండలంలో అన్ని గ్రామాలలో బాలల హక్కుల కొరకు కృషి చేస్తున్నదని దానిలో భాగంగానే పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వరుసగా ఇది మూడవ సంవత్సరము అని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు బాలికలకు, రెండవ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో , వాలీబాల్, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు జూనియర్ మరియు సీనియర్ విభాగాల వారీగా నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటుగా ప్రతి ఒక్కరికి మెడల్స్ అందిస్తున్నట్టు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు,టీచర్లు,సంస్థ సిబ్బంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు, సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# చిట్వేలిలో గంజాయి పట్టివేత సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో

చిట్వేలి జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 19:

అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ చిట్వేలి ప్రాంతంలో గంజాయి సేవించడంతోపాటు గంజాయి మొక్కల పెంపకం కూడా జరుగుతుండడాన్ని అన్నమయ్య జిల్లా ఎస్ వి మరియు రాజంపేట SDPO, రైల్వే కోడూరు C.1. గార్ల ఆదేశాల మేరకు 18.09.2024 వ తేదీన మధ్యాహ్నం 03-00 PMగంటలకు గంజాయి మొక్కల పెంపకం, నిల్వ, రవాణా గురించి ఖచ్చితమైన సమాచారము మేరకు చిట్వేలి తహసిల్దార్ . వారి సిబ్బంది, చిట్వేలి పోలీస్ స్టేషన్ సిబ్బంది తో చిట్వేలి మండలం లోని చిట్వేలి నుండి కోడూరు కు పోవ ప్రధాన రహదారి నందు, నగిరిపాడు గొల్లపల్లి గ్రామ మలుపు వద్ద ఒక వ్యక్తి తన చేతిలో ఒక తెల్లటి సంచి తో నిలబడి ఉండి పోలీస్ మరియు రెవెన్యూ వారి రాకను చూసి పారిపోతుండగా అతన్ని పట్టుకొని పోలీస్ సిబ్బంది చుట్టూ ముట్టి పట్టుకొని అతని వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను ను పంచయాతీదార్ల సమక్షంలో స్వాదీన




పర్చుకోవడమైనది, అలాగే అతని తోట ప్రక్కన దాచి పెట్టిన గంజాయి కొమ్మలను స్వాదీనా పర్చుకోవడమైనది. వాటి విలువ మార్కెట్ రేటు ప్రకారం Rs. 16,250/- ఉంటుంది గొల్లపల్లి గ్రామానికి చెందిన గంధం ప్రసాద్, వయస్సు 63 సం,,లు, 18.09.2024 వ తేదీన అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, ఈ రోజు 19.09.2024 వ తేదీన రిమాండు పెట్టడం జరుగుతుంది. అలాగే అతని వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది చేయుచున్న యువతకు కౌన్సిలింగ్ కు పంపడం జరుగుతుంది

# క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాంలి :టీబి నోడల్ ఆఫీసర్ లింగం రామకృష్ణ

మునగాల ప్రతినిధి
(జనసముద్రం న్యూస్): సెప్టెంబర్ 19

మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నేలమర్రి గ్రామంలో . క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు ను నిర్వహించి 13 మంది నుండి కళ్లె సేకరించి లాబరేటరీ కి పంపించాము. టీబీ నోడల్ ఆఫీసర్ లింగం రామకృష్ణ గారు మాట్లాడుతూక్షయవ్యాధి మైకో బ్యాక్టీరియoట్యూబర్ క్యూలోసిస్ బ్యాక్టీరియాద్వారా సంక్రమిస్తుంది.. ఇది ఊపిరితిత్తులను తీవ్రంగా ప్రభావితం చేసే అంటువ్యాధి ఈ బ్యాక్టీ రియా గాలి నీరు మొదలైన వాటిలోని వెక్టర్స్ ద్వారా వ్యాపిస్తుంది. ఇది సోకిన వ్యక్తి తుమ్మినప్పుడు దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా బయటకు వచ్చి మరొక వ్యక్తికి అంటువ్యాధిగా వ్యాపిస్తుంది.. వ్యాది నిరోధక శక్తి తక్కువ ఉండి బలహీనంగా ఉన్న వాళ్లకు తొందరగా వ్యాపిస్తుంది. వ్యాధి యొక్క లక్షణాలు ఎడతెరిపి లేకుండా వారానికి మంచి దగ్గు,ఆయాసం,
చాతీ బాగంలో మంట, చలి జ్వరం, చమటలు



పట్టడం, బరువు తగ్గడం ,ఆకలి మందగించడం, కల్లె లో రక్తపు చారలు రావడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ఆశ వర్కర్లకు తెలియజేసి తెమడ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.. ఈ వ్యాధి 2030 వరకు పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.. వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కొరకు ప్రతి నెల 500 రూపాయలు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.ఈ వ్యాధికి ఆరు నెలల చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుంది..



మందులు వాడకుండా నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణిస్తారు కాబట్టి దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు.. అనంతరం టిబి వ్యాధిగ్రస్తురాలికి పండ్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి శిరీష, ల్యాబ్ టెక్నిషియన్ స్వాతి,హెల్త్ అసిస్టెంట్ లింగయ్య,. ఏఎన్ఎం లలిత, ఆశ వర్కర్లు మేరమ్మ, అరుణ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు..

# తాటియాకుల గూడెంగ్రామం లో పకృతి వ్యవసాయం పద్ధతులు





జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు రాయి సుబ్బారావు, కేసు బోయిన అబ్బులు , చెందిన వరి పొలంలో డ్రోన్ తో తక్కువ ఖర్చుతో సేంద్రియ మందు లుతొగురువారం మాస్టర్ ట్రైనింగ్ ధర్మరాజు ఆధ్వర్యంలో మందులు పిచికారి చేశారు ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ఎకరం వరి పొలంలో ప్రకృతి వ్యవసాయం మా సంస్థ ద్వారా రైతుకి 250 రూపాయలతో సేంద్రియ పద్ధతుల్లో ఇంటి వద్ద ద్రావణాలు తయారుచేసుకుని పంట పొలాల్లో వినియోగించడం సేంద్రియ పద్ధతుల్లో అధిక దిగుబడిని ఇవ్వడం జరుగుతుందని పంటలకు పట్టేటువంటి చీడపురుగులు నివారణకు బ్రహ్మాస్త్రం, అగ్నిసాస్త్రం ,వంటి రసాయనాలను ప్రకృతి సహజ సిద్ధంగా లభించే అటువంటి ఆవు పేడ గోమూత్రం వంటి సాహసిద్ధమైన సీతాఫలక ఆకులు ఉమ్మెత్త ఆకులు గానుగ ఆకులు మునగ ఆకులు తో తయారు చేసుకుని వరుసాగులో పురుగులు నివారణ కొరకు వీటిని ఉపయోగించి నివారించుకోవచ్చు అన్నారు వరి సాగులో ఉపయోగించేటువంటి రసానిక పెట్టి సైడ్స్ మానవ ఆరోగ్యానికి హానికరంగా తయారయ్యా అన్నారు వీటి ఉపయోగాల వల్ల హార్ట్ ఎటాక్ లు చర్మవ్యాధులు ప్రతిఒక్కరుగురవుతున్నారనిఅన్నారు

సాహసిద్ధమైనటువంటి రసాయనాలను ఇంటి వద్ద తయారు చేసుకుని పంట పొలాల్లో ఉపయోగించడం ద్వారా పంటలకు పట్టిన చీడ పురుగులను నివారించుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో తాటి యాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన పార్టీ మండల కన్వీనర్ చిర్రి శ్రీనివాస్, జనసేన పార్టీ జీలుగుమిల్లి మండల టౌన్ అధ్యక్షులు కోల మధు, దేవిద్రాజు, ప్రకృతి వ్యవసాయ మార్కెట్ఎంటి శాంత కుమారి, ఎల్ టి యు నాగలక్ష్మి ,చిటికెల పాటేశ్వరి, ఎన్ఎఫ్ఓ మౌనిక ,ఐ ఎస్ ఆర్ పి గంధం వెంకీ, పి. స్పందన, ఎన్ .మంగ ,కే .పాపారావు, టి .రమేష్, కే. గంగరాజు, ఐ ఎస్ ఆర్ పి టి కిషోర్ ,పి .చంద్రావతి, రైతులు మంగరాజు ఉలవల కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలి

## రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం:ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

(ఖానాపూర్ నియోజకవర్గం)
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 19

రాహుల్ గాంధీ నే లక్ష్యంగా పెట్టుకొని బిజెపి నేతలు తీవ్రవాదుల భాషతో మాట్లాడితే పార్టీ అధిష్టానం స్పందించడం లేదని కానప్పుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు. కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ ప్రశ్నించారు రాహుల్ గాంధీ పై బిజెపి అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ గురువారం ఉట్నూరులో బిజెపి శివసేన నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు రాహుల్ గాంధీ పై చేసిన వాక్యాలకు బిజెపి నేతలపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని వారు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ
మన దురదృష్టం ,దేశ ప్రజల దురదృష్టం గాడ్సే వారసులుఈ దేశాన్ని పాలిస్తున్నారు.. ప్రజాస్వామ్యం మీద ,రాజ్యాంగం మీద విలువలు లేకుండా అవలంబిస్తున్నారు..ఒకరు బీజేపీ కేంద్ర మంత్రి రణ్వీర్ బిట్టు ,బీజేపీ ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ ,శివసేన ఏక్ నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ,ఉత్తర్ ప్రదేశ్ ఎమ్మెల్యే లు తీవ్రవాదులు మాదిరి మారుతున్నారు . వారి పై ప్రధానిగా ఉన్న వ్యక్తి చర్యలు ఎందుకు తీసుకోలేదు..



రాహుల్ గాంధీ దేశమంతా ఎదురు చూస్తున్న మన భవిష్యత్.. అలాంటి రాహుల్ గాంధీ గారిని మీ నాయనమ్మ పట్టిన గతి పడుతుంది అంటే.. ఎంత క్రూరంగా మాట్లాడుతున్నారు ఇందిరా గాంధీ ఎందుకు చనిపోయింది.. ఆస్తుల కోసమా స్వప్రయోజనాల కోసమా...? ఈదేశ భద్రత కోసం..అఖండ భారతదేశం కోసం తీవ్ర వాదుల చేతిలో చనిపోయింది.. రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు . దేశ చరిత్రలో ఎవరూ లేని విధంగా స్వాతంత్ర్య పోరాటం లో 16 సంవత్సరాలు నెహ్రూ జైల్లో ఉన్నారు..మోడీ ,అమిత్షా దేశం కోసం ఎప్పుడైనా జైలు కు వెళ్ళారా..నెహ్రూ ను మరిపించే ప్రయత్నం చేస్తున్నారు..రాహుల్ గాంధీ ఒక శక్తిగా మారరు..భారత్ జోడో యాత్రలో తెలంగాణ లో




నడిచిన తీరు చూశాం.. అందరినీ ఆకట్టుకునే విధానాన్ని చూశాం..రేపు దేశంలో మరింత శక్తిగా మారబోతున్నారని అందుకే ఈ బెదిరింపులు .జమ్మూ కాశ్మీర్ లో బీజేపీ, మహారాష్ట్ర లో శివసేన తుడ్చుకుపెట్టుకు పోతుంది.
హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది ... ఆ భయంతోనే రాహుల్ గాంధీ పై మాటల దాడి చేస్తున్నారు..రాహుల్ గాంధీ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసుల చర్యలు ఏవి..గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం..ప్రతిపక్ష నాయకుడి మీద మాటల దాడి జరుగుతుంటే ప్రధాని ,హోంమంత్రి ఎందుకు మాట్లాడడం లేదు రెండు కోట్ల ఉద్యోగాలు అన్నారు.. ఏం ఎలగపెట్టారు .

# టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంప్ లో ఒక మూత్రశాల ,

## మరుగుదొడ్డికి తాళం మరొకటి దుర్వాసనతో శుభ్రత నిర్లక్ష్యం

జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 19
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ స్టేషన్ ముందుగా ఉన్న ఇండియన్ ఆయిల్ టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంప్ లో మూత్రశాల , మరుగుదొడ్ల నిర్వహణ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పెట్రోల్ బంకులో రెండు మూత్రశాల, మరుగుదొడ్లుఉంటేఒకటిప్రయాణికులకు,వాహనదారుల కు ఉపయోగంలో ఉంది. మరొకటి సిబ్బంది మాత్రమే ఉపయోగించేలా మూత్రశాల మరుగుదొడ్డికి ప్రత్యేకంగా తాళం వేసి వేరే వాళ్ళు ఉపయోగించకుండా ఉంది. పెట్రోల్ పోయించుకొని వెళ్లే ప్రయాణికులకు సంబంధించి ప్రతి పెట్రోల్ బంకులు కల్పించే ఉచిత సేవలలో మూత్రశాలలు,మరుగు దొడ్ల ఏర్పాటు అనేది ఉంటుంది.కానీ ఈ పెట్రోల్ బంకులో వాహనదారులకు, ప్రయాణికులకు ఉపయోగంలో ఉన్న ఒక్క మూత్రశాల మరుగుదొడ్డి కూడా పెట్రోల్ పంపు నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా అపరిశుభ్రంగా ఉందని వాహనదారుల, ప్రయాణికులనుండి ఆరోపణలు వస్తున్నాయి. మూత్రశాల మరుగుదొడ్డి శుభ్రంగా లేకపోవడం పై పెట్రోల్ పంపు సిబ్బంది అయిన ప్రేమ్ ను అడిగితే దురుసుగా



ప్రవర్తిస్తున్నాడని ఈ ప్రేమ్ పెట్రోల్ బంకులో ఎప్పుడు మొబైల్ చూస్తూ ఉంటాడని మూత్రశాల మరుగుదొడ్డి వాసన వస్తుందని నీళ్లు రావడం లేదని అడిగితే మొబైల్ చూస్తూనే ఉంటాడని సమాధానం చెప్పడం లేదని వాహనదారుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్న ఒక మూత్రశాల మరుగుదొడ్డి కాకుండా రెండు మూత్రశాల మరుగుదొడ్లను ఉపయోగించేలా చేయాలని టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంపు నిర్వాహకులను పెట్రోల్ పంపు కు వచ్చే వాహనదారులు కోరుతున్నారు.

# ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి




మునగాల ప్రతినిధి (జనసముద్రం న్యూస్): సెప్టెంబర్ 19

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులతో గ్రామపంచాయతీ వార్డుల వారిగా ముసాయిదా ఓటర్ లిస్టు తయారు చేయబడి గ్రామాలలో ప్రచురించబడిన అభ్యంతరాలు ఉన్నచో రాతపూర్వకంగా సమావేశంలో అందజేయాల్సింది గా కోరగా ప్రజా ప్రతినిధులు వార్డుల వారీగా కొన్ని అభ్యంతరాలు తెలియజేసినారు వాటిపై రేపు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ సమావేశాలు ఏర్పాటు చేసి అందరూ లిఖితపూర్వకంగా అభ్యంతరాలు తెలియజేసిన వాటిని రోజువారిగా పరిశీలించి జిల్లా పంచాయతీ అధికారి సమర్పించబడునని రేపు వెంటనే మండల పరిషత్ అభివృద్ధి అధికారి అభ్యంతరాలని లిఖితపూర్వకంగా వెంటనే అందజేయాల్సిందిగా తెలియజేయునది

# గౌడ సంఘం పినపాక మండల అధ్యక్షులుగా కొంపెల్లి మల్లేష్ గౌడ్.

జనసముద్రం న్యూస్,
పినపాక ,సెప్టెంబర్ 19.



జై గౌడ సేన జాతీయ అధ్యక్షులు మొర్ల ఏడుకొండలు గౌడ్ ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పినపాక మండలం, గోపాలరావు పేట గ్రామంలో జై గౌడ సేన పినపాక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు గా కొంపెల్లి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు బూర సురేష్ గౌడ్ ను ఎన్నుకున్నారు.జై గౌడ సేన ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ పినపాక జై గౌడ సేన మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కు కొంపెల్లి మల్లేష్ గౌడ్, బూర సురేష్ గౌడ్ ల కి నియామక పత్రాలు అందజేసి నూతన అధ్యక్షుడు కొంపల్లి మల్లేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించడం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా నక్కల శ్రీనివాస్ గౌడ్ కు బుర్ర సోమేశ్వర్ గౌడ్ నియామక పత్రం అందజేయడం జరిగింది. వారితో పాటు మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా గునిగంటి సమ్మయ్య గౌడ్,గౌరవ సలహాదారుగా కొంపెల్లి నాగేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగా బూర సురేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా చిర్రా ఉప్పలయ్య గౌడ్ ట్రెజరర్ గా కోల సమ్మయ్య గౌడ్ లను పినపాక మండల కమిటీగా ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ పినపాక మండలంలో ఉన్న గౌడులను సమన్వయం చేసుకొని సంఘం సమస్యలను ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గౌడ కులస్తులు పడుతున్న ఇబ్బందులను జిల్లా రాష్ట్రస్థాయి నేతలకు తెలియపరచి సమస్యలను పరిష్కరించే విధంగా తోడ్పడుతానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపాలరావు పేట గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం వీరయ్య గౌడ్ డొంకెన సాంబశివరావు, చిర్ర రాములు,గోడిశాల చంద్రం గౌడ్ కొంపెల్లి సంతోష్ గౌడ్,కొంపల్లి నాగన్న గౌడ్,జలగం అశోక్ గౌడ్, చిర్ర కుమార్ గౌడ్,రేసు కోటేష్ గౌడ్,జలగం శ్రీను గౌడ్,కొంపెల్లి వెంకటయ్య గౌడ్,కొంపల్లి నాగేశ్వరరావు గౌడ్,జలగం గోపయ గౌడ్,చిర్ర వెంకన్న గౌడ్,గునిగంటి సూరయ్య గౌడ్ పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

యాదాద్రి భువనగిరి జనసముద్రం జిల్లా ప్రతినిధి:
యాదాద్రి జిల్లా: సెప్టెంబర్19



యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భారీగా హుండీ ఆదాయం వచ్చిం ది. శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకునేం దుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి..
భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తుంటారు.కాగా,బుధవారం సాయంత్రం కొండకింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.
ఈ సందర్భంగా స్వామివారి హుండీఆదాయంరూ.2,98, 48,233లు వచ్చినట్లు చెప్పారు.శ్రీ స్వామి వారి హుండీలో మిశ్రమ బంగార ము- 205 గ్రాములు, మిశ్ర మవెండి - 5.710గ్రాము లు, అమెరికా - 1261 డాలర్లు, ఆస్ట్రేలియా 125 డాలర్లు, ఇంగ్లాండ్ - 65 పౌండ్స్, యూఏఈ - 210 నేపాల్ – 730 రుపిస్, సౌదీ అరేబియన్ - 537 రియల్, సింగపూర్ - 60 డాలర్స్, కతర్ - 3 రియల్, ఒమన్ - 100 బైస, శ్రీలంక -1000 రూపీస్, కెనడా - 60 డాలర్స్, యూరోప్ - 125 యూరో, థాయిలాండ్ - 20 భట్, రష్యా - 50 రూబెల్, ఒమన్ - 1 రియల్, మలేసియా - 22 రింగ్గిట్స్ వచ్చాయని తెలిపారు.....